# లార్డ్ ఆఫ్ లైఫ్ మినిస్ట్రీస్

పోస్ట్ బాక్స్ నెం. 2007, ఫైర్ ఫాక్స్. వి.ఏ. 22031. * * *


## -- "ప్రభువు సౌందర్యము - The Beauty of the Lord" --


జాయిసీ మోరిస్ By Joyce Morris 4/02/00


ఏదేను తోటలో (ప్రభువు తోటలో) మనము పరిచర్య చేయు చున్నాము. ఏదేను వనమునకు ఆయన మనలను నడిపిస్తున్నాడు. అక్కడ పునరుత్థానము యొక్క సంపూర్ణత ఉన్నది. (ఇందు శరీరము, ప్రాణము మరియు ఆత్మల పునరుత్థానము యిమిడి ఉన్నది) అగ్నిజ్వాల మనకు ముందు వెనుకలలో ఉండకుండ మనము ఏదేను అనుభవమును చేరలేము. ఆ అగ్నిజ్వాల దేవునిది. ఇది మనలో క్రీస్తుకు వ్యతిరేకముగా ఉన్న ప్రతి దానిని దహించు వనిలో ఒక భాగమైయున్నది. ఏదేను వనమునకు తిరిగి మరలుట అనగా మనము ఆయన స్వరూపమును, పోలికను పూర్తిగా ప్రతిబింబించు స్థలమును చేరుట లేదా ఆయన మూర్తి మత్వమును చూపించుట అని అర్థము. ఆయన లోప రహితుడు కనుక మనము కూడా లోపరహితంగా దిద్దబడవలెను.

మీతో చెప్పుటకు దేవుడు ఒక ప్రాముఖ్యమైన విషయమును నా హృదయంలో ఉంచియున్నాడు. అదేమనగా, నీవు, నేను ఆయన తోట అయి ఉన్నాము. మన మనసే ఆయన తోట అయి ఉంది.

ఒక తోటను అనుకొనియున్న ఒక గృహమును గురించి దేవుడు నాకు ఒక దర్శనము(తలంపు) ఇచ్చియున్నాడు. ఆ తోట చుట్టూ వచ్చని పందిరిని పోలిన వాతావరణము ఆవరించియున్నది. ఆ పందిరి ఆ ఇంటికి కలుపబడి ఉండడంతో నేను దానిని అతి కష్టంగా గుర్తించగలిగాను. ఆ ఇంటిలోని ఏ వస్తువు కూడా ఆ తోటలోనికి విసిరి వేయబడలేదు. ఆ తోటలో ఉన్నవి విత్తనములు మాత్రమే. అవి మొలకెత్త వలసి ఉంది. ఆ తోట అద్దములతో కలుపబడి, స్పటికమంత స్వచ్ఛత కలిగి దేనినో ప్రతిబంబింప చేస్తుంది. అది దేనిని ప్రతిబంబింప చేస్తుందో నాకు తెలియలేదు, అయితే నేను బాగా గమనించిన తరువాత అది సూర్య కాంతిని ప్రతిబంబింప చేస్తుంది అని నేను గ్రహించ గలిగాను. సూర్యకాంతి/నీతి సూర్యుడు ఆ తోటమీద ప్రకాశిస్తుంది. కాంతి సూర్యుడు/నీతి సూర్యుడు అద్దముల ద్వారా ఆ తోటను ప్రతిబంబించడం మాత్రమే కాకుండా అది బయటకు కూడా కాంతి వెదజల్లబడుచున్నది. ఆతోటలో నీరు ఉండుట నేను చూచితిని. దాని ద్వారా మొక్కలు ఎదిగి పరిపక్వతకు వస్తాయి.

ప్రకృతిలో ఈ ఉద్యావనములకు ఒక ప్రత్యేక ఆకర్షణ ఉంది. ప్రజలు ఈ ఉద్యావనముల యొద్దకు ఆకర్షించ బడుదురు. ఉదాహరణకు, ఫ్రాన్స్ దేశములో ఉన్న వెర్సైల్స్ ఉద్యాన వనములు చూచుటకు సుదూర ప్రాంతాలనుండి ప్రజలు వస్తారు. వసంత కాలములో చక్కని ఫల పుష్ప సౌరభాలతో నిండి ఆ దృశ్యం చాలా ఆనంద ఆశ్చర్యాలతో ముంచివేస్తుంది. ప్రతి సంవత్సరము వేలకొలది ప్రజలు అమెరికాలోని వాషింగ్టన్ పట్టణములో చెర్రి బ్లోజమ్స్, బొటానికల్ గార్డెన్స్ మరియు ఇతర అనేకమైన అందమైన వనములను చూచుటకు తరలి వస్తారు. అందము మరియు సువాసనలతో ఆ ప్రాంతమంత ఆహ్లాదకరంగా ఉంటుంది.

ఉద్యావనములు అంత అందంగా మారాలంటే గజగజలాడించే చలిని దాటి వసంత ఋతువులో ప్రవేశించవలెను.

వైమురపించే రంగులు, వివిద ఆకృతులు, పరిమాణాలు మరియు అనేకమైన పుష్ప సౌరభములచేత వెదజల్లబడే సువాసనల చేత ప్రజలు ఆకర్షించబడి ప్రపంచములోని పలు ప్రాంతాలనుండి ఉద్యానవనముల సందర్శనకు వస్తారు. ప్రతి ఉద్యానవనమునకు ఒక తోటమాలి ఉండాలి, కలుపు మొక్కలు పెరికివేయబడాలి, పనికిరాని ఎండిన తీగెలు కత్తిరించబడాలి, ఎరువు క్రమపద్ధతిలో వేయాలి మరియు ఎంతో శ్రద్ధ చూపించాలి.

నేను నా దర్శములో చూచిన ఉద్యానవనము ఎంతో శ్రద్ధ తీసుకొనబడినదిగా నాకు కనిపించినది. ప్రతీది నిర్ధిష్ట స్థలములో ఉంచబడినది. క్రమము కొట్టవచ్చినట్లు కనిపిస్తుంది. పరిపూర్ణ అందము కలిగియున్నది. అనేక మంది ప్రజలు దర్శిస్తున్నారు. నేను-దేవా! ''ఎందుకు ఇంతమంది వస్తున్నారు అని అడిగాను.'' ఊహించని రీతిలో ఉద్యానవనము యొక్క సుగంధ పరిమళం నన్ను ఉక్కిరిబిక్కిరి చేసింది. దేవుడు తన దర్శన మర్మమును తెలియు చేయనుండగా, దేవా! "నాకు ఏమి చూపనుద్దేశించియున్నావు? ప్రజలు ఎందుకు అలా వస్తున్నారు" అని అడిగాను. స్పష్టమైన జవాబు ప్రభువునుండి వచ్చినది. ఆయన సెలవిచ్చినది ఏమనగా-" ప్రభువు సౌందర్య దర్శనమునకు వారు వస్తున్నారు. నేనేమైయున్నానో, నా మహిమాప్రభావ దర్శనమును కన్నులారా వీక్షించుటకు వారు వస్తున్నారు. నీవు వినలేదా! సీయోనులో దఃఖితు లైనవారి బూడిదెకు ప్రతిగా సౌందర్యము ఇవ్వబడినదని? సీయోనులో నాది కాని ప్రతిదానిని దహించి వేస్తున్నాను. దహించబడినది బూడిదెగా మారుతుంది. బూడిదెకు ప్రతిగా నేను నా అందమును నా సౌందర్యమును వారికి ఇచ్చుచున్నాను. ప్రపంచములు దేవుని కుమారులు పొందబోవు మహిమ కొరకు వాటి విడుదల కొరకు రోధిస్తున్నాయి మరియు కాంక్షతో ఎదురు చూస్తున్నాయి. పరలోకపు తండ్రి ప్రత్యక్షతను చూడ నిరీక్షించుచున్నవి. దేవుడు తన ప్రత్యక్షతను సంపూర్తిగా కనుపరచ నుద్దేశించియున్నాడు.

**యెషయా 61 : 1-11 వరకు ఈ విధంగా ఉంది. ప్రభువగు యెహోవా ఆత్మ నామీదికి వచ్చియున్నది దీనులకు సువర్తమానము ప్రకటించుటకు యెహోవా నన్ను అభిషేకించెను నలిగిన హృదయముగల వారిని దృఢపరచుటకును చెరలో ఉన్నవారికి విడుదలను బంధింప బడినవారికి విముక్తిని ప్రకటించుటకును యెహోవా హితవత్సరమును మన దేవుని ప్రతిదండన దినమును ప్రకటించు టకును దుఃఖాక్రాంతులందరిని ఓదార్చుటకును సీయోనులో దుఃఖించు వారికి ఉల్లాస వస్త్రములు ధరింపచేయుటకును బూడిదెకు ప్రతిగా పూదండను దుఃఖమునకు ప్రతిగా ఆనందతైలమును బాధ భరితమైన ఆత్మకు ప్రతిగా స్తుతివస్త్రమును వారికిచ్చుటకు ఆయన నన్ను పంపియున్నాడు. యెహోవా తన్ను మహిమపరచు కొనునట్లు నీతి అను మస్తకి వృక్షములనియు యెహోవా నాటిన చెట్లనియు వారికి పేరు పెట్టబడును. చాలా కాలమునుండి పాడుగానున్న స్థలములను వారు కట్టుదురు పూర్వమున పాడైన స్థలములను కట్టుదురు పాడైన స్థలములను నూతనముగా స్థాపింతురు తరతరముల నుండి శిథిలములైయున్న పురములను బాగుచేయుదురు అన్యులు నిలువబడి మీ మందలను మేపెదరు. పరదేశులు మీకు వ్యవసాయకులును మీ ద్రాక్షతోట కాపరులును అగుదురు మీరు యెహోవాకు యాజకులనబడుదురు - వారు మా దేవుని పరిచారకులని మనుష్యులు మిమ్మునుగూర్చి చెప్పుదురు జనముల ఐశ్వర్యమును మీరు అనుభవింతురు వారి ప్రభావమును పొంది అతిశయింతురు మీ యవమానమునకు ప్రతిగా రెట్టింపు ఘనతనొందుదురు నిందకు ప్రతిగా తాము పొందిన భాగముననుభవించి వారు సంతోషింతురు వారు తమ దేశములో రెట్టింపు భాగమునకు కర్తలగుదురు నిత్యానందము వారికి**

**కలుగును ఏలయనగా న్యాయము చేయుట యెహోవానగు నాకిష్టము ఒకడు అన్యాయముగా ఒకని సొత్తు వట్టుకొనుట నాకసహ్యము. నత్యమును బట్టి వారి క్రియాఫలమును వారికిచ్చుచు వారితో నిత్య నిబంధన చేయుదును. జనములలో వారి సంతతి తెలియ బడును జనముల మధ్యను వారి సంతానము ప్రసిద్ధినొందును- వారు యెహోవా ఆశీర్వదించిన జనమని వారిని చూచిన వారందరు ఒప్పు కొందురు శృంగారమైన పాగా ధరించుకొనిన పెండ్లి కుమారుని రీతిగాను ఆయన రక్షణ వస్త్రములను నాకు ధరింపజేసియున్నాడు నీతి అను పైబట్టను నాకు ధరింప జేసియున్నాడు కాగా యెహోవానుబట్టి మహానందముతో నేను ఆనందించు చున్నాను నాదేవునిబట్టి నా ఆత్మ ఉల్లసించుచున్నది భూమి మొలకను వెులిపించునట్లుగాను తోటలో విత్తబడినవాటిని అది మొలిపించు నట్లుగాను నిశ్చయముగా సమస్త జనముల యెదుట ప్రభువగు యంహోవా నీతిని స్తోత్రమును ఉజ్జీవింప జేయును.**

యెషయా 61 వ అధ్యాయము దేవుడు ఎన్నిక చేసుకున్నటువంటి యధార్థత, నమ్మకత్వము కలిగిన ఆయన కుమారుడు, కుమారులను గురించి చెప్తుంది.(తండ్రి గద్దింపును సహించి మరణము వరకు తమ ప్రాణములను, తమ స్వచిత్తమును ప్రియమైనదిగా ఎంచలేదు. ఈ గడియ కొరకు దేవుడు వారిని ఎన్నుకున్నాడు, అలాగే మన పితరుల ను దేవుడు ఎంచుకున్నాడు. మనము లేకుండా వారికి సంపూర్ణసిద్ధి కలుగ కుండునట్లు దేవుడు యిట్టివాటిని మనకు అనుగ్రహించి యున్నాడు). తమ పరిశుద్ధతకు ఫలితముగా కొంతమంది ప్రభువైన క్రీస్తు సాక్ష్యము నిమిత్తము శిరచ్ఛేదనము గావింపబడ్డారు. వారు సంచల మనస్కులు కాకుండా దేవుని మాటను బట్టి ఏక మనస్కులుగా ఉన్నారు. యేసుక్రీస్తుకు కలిగిన మనస్సు వారును కలిగియుండు నిమిత్తము వారు తమ స్వచిత్తమును గాక తమ్మును పంపిన ప్రభువు చిత్తమునకు లోబడిరి.

మరొక రాత్రి నాకు కలిగిన దర్శనములో ప్రభువు నాకు విస్తార జలములలో ఉండిన ఒక ఆనకట్టను చూపించాడు. ఒక పని నిమిత్తము అది ఉంచబడినదని ప్రభువు చూపించాడు. హటాత్తుగా ఆనకట్టకు పగులు ఏర్పడటం, అది ఎక్కువ అయ్యి నీరు ఆవజాలనంత ఉద్రిక్తతతో నీరు బయటకు వచ్చింది. ప్రభువు మాట నాకు వినిపిస్తుంది " నా పరిపూర్ణతకు చెందిన శక్తి కట్టలు తెంచుకుని ముందుకు ఉరుకుతుంది. నేను పరిశుద్ధ పరచిన వారిద్వారా అది బయటకు రాబోతోంది. ప్రభువు అందమును తెలియజేయటానికి నేను వారిని రప్పించి యున్నాను. ప్రజలు క్రీస్తుయొక్క సంపూర్ణ మహిమను శక్తిని చూడాలి ". యేసు ప్రభువు భూమిమీద సంచరించిన దినములలో ప్రజలు దేవుని మహిమను ప్రభావమును చూడగలిగారు. అదేవిధంగా దేవుడు అట్టివి తిరిగి జరిగించబడాలని దాని నిమిత్తము కొంతమంది తన బిడ్డలను లేవ నెత్తుకున్నాడు. వారిపైన ఆయన ఉంచిన మహిమా ప్రభావమును ప్రజలు చూడాలని దేవుని తలంపు అయి ఉన్నది. సమస్త మహిమ తండ్రియైన దేవునికే చెందునుగాక! వారి ద్వారా దేవుడు ఏమైయున్నాడో అది మానవాళి అంతటికి వారు బహు స్పష్టముగా బయలుపరుస్తారు.

ఉద్యానవనములో దేవుడు తన పనిని వేగవంతముగా చేయుటను నేను చూశాను. శరీరులమీద ఆయన తన వత్తిడిని కలుగ చేస్తున్నాడు. అగ్నితో దహించి పనికిరానిది కత్తిరించి తనను పోలియుండని వాటిని కత్తిరించి తొలగిస్తున్నాడు. **" నేను నిజమైన ద్రాక్షావల్లిని, నాతండ్రి వ్యవసాయకుడు. నాలో ఫలింపని ప్రతి తీగెను ఆయన తీసి పారవేయును. ఫలించు ప్రతి తీగె మరి యెక్కువగా ఫలింప వలెనని దానిలోని పనికిరాని తీగెలను తీసి పారవేయును."(యోహాను 15:1-2)** ఆయన ఆశించినది మన ద్వారా జరగాలంటే పైన చెప్పినవన్నీ తప్పనిసరిగా జరిగితీరవలసిందే.

దేవుని సౌందర్యమును

మనయందు చూచుచున్న ప్రజలను నేను చూశాను. హటాత్తుగా నేను ఏదేను వనములోనికి తేబడితిని. అది దేవుని సౌందర్యమునకు ప్రతిగా ఉన్నది. దేవుని వనములో మన మందరము ఆయన రూపము మరియు పోలికలోనికి తేబడితిమి. ఆయనే మన స్వాస్థ్యము. ఆయన పరిపూర్ణ స్వభావము సంపూర్తిగా మనదై యున్నది. నిశ్శబ్దము మరియు జీవము అక్కడ ఉన్నది. అది చాలా స్పష్టముగా ఉన్నది. దేవుడు ఈ విధంగా చెప్పియున్నాడు, "జాయిసీ - నా సౌందర్యమును, నన్ను చూచుటకు ప్రజలు తరలి వస్తున్నారు. జాయిసీ, నీ ఉద్యానవనమును ప్రజలు చూస్తున్నారు. నీ వనములో ఏముందో అని పరిశీలిస్తున్నారు. దానిలో జీవము ఉన్నదా, ప్రేమ ఉన్నదా, సమాధానము ఆనందమును ఉన్నాయా అని చూస్తున్నారు. నీ వనములో క్రొత్తవి ఏమి రూపు దిద్దుకుంటున్నాయి అని గమనిస్తున్నారు."

దేవుడు తన స్వరూపమందు తన పోలిక చొప్పున ఆదామును సృజించెను దాని అర్థము దేవుని జ్ఞానముతో ఆదాము పూర్తిగా నింపబడ్డాడు. తనలో దేవుని బుద్ధిజ్ఞానములు సంపూర్తిగా గుప్తములై యున్నవి. ఆదాము జ్ఞానముతో నిండుకొని పరిపూర్ణ సౌందర్యము కలిగి ఉన్నాడు. దేవుడు మొదట ఆదామును సృజించినప్పుడు దేవుని ఆత్మ కలిగి ఆత్మ చేత నడిపించబడ్డాడు. ఆత్మ చేత నడిపించ బడటమే కాకుండ ఆదాము దేవుని సౌందర్యమైయున్నాడు. దేవుని లక్షణములు మరియు ఆయన స్వభావము ఆదాములో ఉన్నాయి. మానవుడు పతనమయ్యే స్థితిలో నిర్మించబడలేదు కాని దేవుని పోలికలో నిర్మించబడ్డాడు. ఆదాము మొదటిగా ఆత్మ స్వరూపమందు (క్రీస్తు మనస్సు) నిర్మించబడ్డాడు. తరువాత జీవముగల ప్రాణిగా రూపుదిద్దుకున్నాడు.

మనము కేవలము జీవించు ప్రాణిగా ఉండాలి అని మాత్రమే దేవుడు మనలను తన తోటలోనికి తీసుకొని వెళ్ళుటలేదు. ఆయన ఆత్మ వలె ఉన్నప్పుడు మనకు ఎలాంటి మహిమ ఉందో దానిని పునరుద్ధరించవలెనని మనుపటి ఘనమైన స్థితిలో మనలను ఉంచాలని దేవుడు ఈ పని జరిగిస్తున్నాడు. జగత్ పునాది వేయబడక ముందే ఇది దేవుని ప్రణాళికయైయున్నది. ప్రభువు సిలువను సహించినప్పుడు ఈ సంతోషమే ఆయనముందు ఉంచబడినది. ప్రతి విషయములోను ఆయన సంపూర్ణత్వమును మనలో ఆయన చూడాలి. ఆత్మ సంబంధులు మొదటిగా దేవుని స్వరముతో దర్శించబడి ఆయన పోలికలోనికి/స్వభావములోనికి దేవుని అగ్ని ద్వారా తేబడతారు. మనము దేవునితో సమాధానపడి, పునరుద్ధరించబడి తిరిగి ఏదేను తోటలోనికి తేబడతాము (అదే దేవుని రాజ్యము). అక్కడే మనము తండ్రితో ఒకరి కొకరము సంపూర్ణముగా ఐఖ్యపరచ బడతాము.

యోవేలు 2:1-3 లో ఈ విధంగా ఉంది, **" సీయోను కొండమీద బాకా ఊదుడి నాపరిశుద్ధ ప ర్వతముమీద హెచ్చరిక నాదము చేయుడి యెహోవా దినము వచ్చుచున్నదనియు అది సమీపమాయననియు దేశ నివాసు లందరు వణుకుదురుగాక. ఆ దినము అంధకారమయముగా ఉండును మహాంధకారము కమ్మును మేఘములును గాఢాంధ కారమును ఆదినమున కమ్మును పర్వతముల మీద ఉదయకాంతి కనబడునట్లు అవి కనబడుచున్నవి. అవి బలమైన ఒక గొప్ప సమూహము ఇంతకుముందు అట్టివి పుట్టలేదు ఇక మీద తర తరములకు అట్టివి పుట్టవు. వాటి ముందర అగ్ని మండుచున్నది. వాటి వెనుక మంట కాల్చుచున్నది అవి రాకమునువు భూమి ఏదేను వనమువలె ఉండెను అది వచ్చిపోయిన తరువాత తప్పించు కొనినదేదియు విడువబడక భూమి యెడారివలె పాడాయెను".** వారి వెనుక భూమి యెడారి వలె పాడాయెను ఎందుకనగా దేవుడు వారి జీవితాలలో తన పోలికలో లేని ప్రతిదానిని దహించి వారు వెనుకకు వెళ్ళుటకు యేమియు మిగలకుండా చేస్తున్నాడు. (యేలయనగా ఆయన దహించు

అగ్నియైయున్నాడు) 7వ వచనములో **బలాఢ్యులు పరుగెత్తునట్లు అవి పరుగెత్తుచున్నవి శూరులు ప్రాకారములను ఎక్కునట్లు అవి గోడలు దాటుచున్నవి** (దీని అర్ధము వారు తమ ముందుంచబడిన మార్గములో ప్రభువైన క్రీస్తు ద్వారా అత్యధిక విజయము పొందుతారు) భౌతికము గా యేమైనప్పటికి... ప్రభువైన యేసుక్రీస్తులో దేవునియొక్క ఘనమైన పిలుపునుబట్టి తమ ముందుంచబడిన బహుమతికొరకై గురియొద్దకు పరుగెట్టుచున్నారు.) **తమ మార్గమందు ప్రతి దానిని దాటి వెళ్ళుచున్నారు.** (తమ చిత్తమును నెరవేర్చువారుగా కాక తమ్మును పంపిన వాని చిత్తమును నెరవేర్చుటకై వారు సిద్ధపడిరి. సత్యము, జీవమైయున్న మార్గమందు వారు నడచుచున్నారు) **తమకు అనుగ్రహింపబడిన స్థితిని ఛేదించి పయనించుదురు** (దీని అర్ధము సంఘము అనబడే శరీరమందు వారు ఏ అవయవమై యున్నారో అది గ్రహించి ప్రభువైన క్రీస్తుకు సంపూర్ణ విధేయత కనుపరచు చున్నారు. కుడి ఎడమ స్థానములకొరకు ప్రాకులాడకుండ గురి మీద దృష్టియుంచి నడచుచున్నారు)

వారి ముందర అగ్ని మండుచున్నది, వారి వెనుక మంట కాల్చుచున్నది అని 3 వ వచనములో ఉన్నది. దేవుడు మన జీవితంలోని ఆయనకు వ్యతిరేకముగా ఉన్న విషయములను దహించుచున్నాడు. ముందు ఉన్న అగ్ని, వెనుక ఉన్న మంట మనలను ఏదేను వనములోనికి తిరిగి తీసుకొని పోవుచున్నది. తన పోలికలో లేని ప్రతి దానిని చీల్చి తన రూపమును మనయందు నిర్మించు చున్నాడు. నీయందు, నాయందు తన స్వభావమును ఏర్పరచు చున్నాడు.

యోహాను 12:24 లో యేసు ఈవిధంగా చెప్పుచున్నాడు, " **గోదుమగింజ భూమిలో పడి చావకుండిన యెడల అది ఒంటిగానే యుండును, అది చచ్చిన యెడల విస్తారముగా ఫలించును."** నేను ఇదివరకు దీనిని చూడలేదు కాని మీరు యోహాను సువార్త 19:41-42 లో చూచినట్లయితే అక్కడ ఈ విధంగా ఉంది. యేసు ఆ తోటలో సిలువ వేయబడెను. **" ఆయనను సిలువ వేసిన స్థలములో ఒక తోట ఉండెను. ఆ తోటలో ఎవడును ఎప్పుడును ఉంచబడని క్రొత్త సమాధి యొకటి యుండెను".** మరణమైనను పునరుత్థానమైనను తోటలోనే జరుగుతుందని దేవుడు నాకు చూపించాడు. జనవరి మాసంలో మమ్మును మరింత లోతైన అనుభవము లోనికి నడిపిస్తానని దేవుడు సెలవిచ్చాడు. అనగా మరింత చచ్చిన స్థితి (లోకము విషయంలో) అని నేను గ్రహించితిని. మరింత దహనము మరింత అగ్ని అయినప్పటికి నాకు అది మరింత జీవమును తెస్తుందని తెలుసు. దాని ద్వారా పునరుత్థానము మరియు శక్తి నా హృదయంములో అనుగ్రహించబడుతుంది. అదియే దాని పని తీరు.

నా బాల్య దినములలో నేను ఎక్కడ ఉన్న అక్కడ పెరటి తోటలు ఉండేవి. నేను అమ్మ దగ్గరికి వెళ్ళినప్పుడు (ఆమె వయస్సు ఇప్పుడు 84 సంవత్సరములు) ఆమె ఇప్పటికి తోట ను పెంచుతుంది. న్యూయార్క్ సిటీలో ఆమె వద్దకు వెళ్ళినప్పుడు నేను మొదట తోటను చూచి, తదుపరి ఆమెయొద్దకు వెళతాను. ఆ తోటకు ప్రత్యేకత ఉంది, దానిలో ఏదో మహత్తరమైన ఆకర్షణ ఉంది. తోటను సిద్ధపరచుటలో తోట పనిలో ఎంతో పరిశ్రమ యిమిడి ఉంది. మీకు వ్యవసాయముతో పరిచయము , సొంత తోట ఉన్నట్లయితే తోట పనిలో ఉన్న ఆనందము, పనితీరు బాగా అర్ధం అవుతుంది. పార లేదా బోరుగ సాయంతో మట్టిని త్రవ్వి కలుపు మొక్కలను తీసి పారవేయాలి. తద్వారా తోటయొక్క అందం పెరుగుతుంది. కలుపు మొక్కలను పెరికి వేయనట్లయితే అవి మంచి మొక్కలను ఎదగనియ్యకుండా నిలువరిస్తాయి. అదే విధంగా కొన్ని ఫల వృక్షములమీద ప్రాకిన తీగెలను కత్తిరించి పార వేయకుండునట్లయితే అవి చెట్లను ఫలింపనీయకుండా చేస్తాయి. కొన్ని విషయాలు మన బ్రతుకులోనికి ఎగబ్రాకి అల్లుకుంటాయి. అవి మనలో

ఉన్న జీవమును అణగద్రొక్కుతాయి. మన బ్రతుకులో దేవుని క్రియలను నిలిపి ఎదుగుదల లేకుండా చేస్తాయి. ఇట్లుండగా, **దేవుని ప్రజలలో కొందరు నూరంతలుగాను కొందరు అరువదం** తులుగాను, మరికొందరు ముప్ప దంతులుగాను" ఫలిస్తున్నారని లేఖన దృష్టాంతములు మనము చూడవచ్చును. మీరు సంపూర్ణ స్వాస్థ్యమును స్వతంత్రించు కొనవలెనంటె దేవుడు మీయందు తన క్రియను జరిగించి మిమ్మును నూరంతల సమూహములోనికి చేర్చబడునట్లు ఆయన చిత్తమును మీయందు జరుగనియ్యవలెను.

తోట విషయమునకు వస్తే దానిలో ఎల్లప్పుడు పని చేయవలసి ఉంది. కలుపు మొక్కలు ఎల్లప్పుడు తమ ఉనికిని చాటుతూ ఉంటాయి. మన మనస్సు అనే తోట విషయానికి వస్తే దేవుని చిత్తాను సారమైన పిలుపునుండి ఆయన ఉద్దేశ్యము నుండి మన దృష్టిని మరల్చే ఆలోచనలను ఈ కలుపు మొక్కలతో పోల్చవచ్చు. శరీరానుసారమైన తలంపులు మన మనస్సులో తిష్ట వేయటానికి ప్రయత్నిస్తాయి. తోట సాదృశ్యము వలెనే మాన్యమైనవా కావా అని పరిశీలించి అవి పరిశుద్ధమైనవి, ఎలాంటి కలుపు మొక్కల వాసన లేదు అని నిశ్చయత కలుగునట్లు తగిన చర్యలు చేపట్టాలి. 2 వ కొరింథి 10:5 లో చెప్పబడినట్లు **"వేము వితర్కములను దేవునిగూర్చిన జ్ఞానమును అడ్డగించు ప్రతి ఆటంకమును పడద్రోసి, ప్రతి ఆలోచనను క్రీస్తుకు లోబడునట్లు చెరపట్టి"** , ఇవి కాకుండా ఉడతలు కుందేళ్ళు లేదా కాకులు కూడా మన తోటను చెరపవచ్చును. భూమి లోతులో పాతబడిన విలువైన విత్తనములను కూడా పైకిలాగి అవి ఫలింప నియ్యకుండా వాటిని దొంగిలించుటకు ప్రయత్నము చేస్తాయి.

ఇదే విషయము నీలోను, నాలోను జరుగుతుంది. మన హృదయ క్షేత్రములో దేవుడు తన వాక్కు అను అమూల్యమైన విత్తనమును వేసి అది మొలకెత్తి ఎక్కువగా ఫలించాలని కాంక్షిస్తాడు. ఇందు నిమిత్తమే మనము ఈ లోకమునకు పంపబడితిమి. మనయందు ఆయన తన స్వరూపము ను ప్రదర్శిస్తున్నాడు. తన సంపూర్ణ మూర్తిమత్వమును ప్రదర్శించినట్లయితే మన శరీరము, ఆత్మ మరియు ప్రాణములు సంపూర్ణ విడుదలను పొందుతాయి. విత్తనము అమూల్యమైనది, అది దేవుని మాటయైయున్నది. అది మన మనస్సులో నాటబడాలి. వారం వెంబడి వారం వాక్యము నీ మనస్సులో నాటబడుతుంది. కాని ఆకాశ పక్షులు నిరంతరము నీ మనసు నుండి దానిని దొంగిలించటానికి ప్రయత్నిస్తాయి. దొంగ నిరంతరము దొంగిలించు వాడును, చంపువాడును మరియు దేవుని చేత నాటబడిన దానిని నాశనం చేయువాడునై యున్నాడు. **యేసు ప్రభువు మనకు జీవమును ప్రసాదించుటకు సమృద్ధియైన జీవమును అనుగ్రహించుటకు ఈ లోకమునకు వచ్చియున్నాడు.** నిత్యత్వములో ఆయన మనయందు నూరు శాతము సంపూర్ణముగా ప్రత్యక్షబడవలెనని ఆశిస్తున్నాడు. దేవుడు ఈ క్రింది వాక్యభాగము ద్వారా నాతో మాట్లాడియున్నాడు. **సంపూర్ణ సౌందర్యముగల సీయోనులోనుండి దేవుడు ప్రకాశించు చున్నాడు మన దేవుడు వేంచేయుచున్నాడు.(కీర్తనలు 50:2)** దేవుడు ప్రకాశవంతమైన తన పూర్ణత్వముతో అగుపడగోరుచున్నాడు. దేవుని తేజస్సు బయలు వెడలు చున్నది. ఆయన తన కుమారుని (కుమారుల) యొక్క పరిపూర్ణతలో ఆయన ప్రకాశింపగోరు చున్నాడు. **బుద్ధిమంతులైతే ఆకాశమండలములోని జ్యోతులను పోలినవారై ప్రకాశించెదరు నీతి మార్గమును అనుసరించి నడచుకొనునట్లు ఎవరు అనేకులను త్రిప్పుదురో వారు నక్షత్రములవలె నిరంతరము ప్రకాశించెదరు (దానియేలు 12:3).**

జ్ఞానముందును, దేవుని ఆత్మయుందును ఈ దినమే మనము నడువవలసిన వారమై యున్నాము. డోరిస్, అనగా మా టీమ్‌లో ఒక వ్యక్తి ఈ మధ్యనే నాకు ఫోను చేసి తన కుమార్తె మరియు ఆమె అల్లుడు వారికి తెలిసిన ఒక మనుష్యుని ద్వారా ఒక

విషయము విన్నాము అని చెప్పారని నాతో చెప్పినది. ఈ మనుష్యుడు క్రైస్తవుడైయున్నాడు. ఆయన కారు నడుపుతున్న సమయంలో మెరుపును చూశాడు, ఉరుము ధ్వని విన్నాడు. తరువాత దేవుడు తనతో మాట్లాడి నీవు వెనుకకు తిరిగి వెళ్ళమని చెప్పాడు. ఆ తరువాత తను ప్రయాణం చేసి పనిచేయవలసిన భవనం కూలి పోయింది అని విన్నాడు. దేవుని మాటకు ఆయన లోబడియుండక పోయినట్లయితే ఆ భవనముతో పాటు అతని జీవితము కూడా అంతమయ్యి ఉండేది. **తను దేవుని మాటను విని విధేయత చూపడం ద్వారా తను ప్రాణాపాయమునుండి తప్పించబడి యున్నాడు.**

**దేవుడు మనతో మాట్లాడినప్పుడు దానిని విని విధేయత చూపవలెను. దేవుడు మనతో చెప్పినది చేయాలి. మనము ఎక్కడ ఉన్నప్పటికి, ఏమి చేస్తున్నప్పటకి ఎల్లప్పుడు మనము దేవునితో శృతి చేయబడిన వారమై యుండాలి.** ప్రస్తుత దినాలలో ప్రపంచములో ఎన్నో విషయాలు జరుగుచున్నాయి. ఈ దినమే మనము దేవునిలో నడవవలెను, ఈ దినమే మనము ఆత్మచేత నడిపించ బడవలెను. **దేవుని ఆత్మ చేత ఎందరు నడిపింపబడుదురో వారందరు దేవుని కుమారులై యుందురు .( రోమా 8:14)** నీ అత్మయందు ప్రతీ విభాగమును ఆయన సంపూర్ణమైనదిగా చేసిన పిదప నీయందు ఆయన పరిపూర్ణముగా ప్రకాశిస్తాడు. కీర్తనలు 102:13-15 **"నీవు లేచి సీయోనును కరుణించెదవు దానిమీద దయ చూపుటకు కాలము వచ్చెను నిర్ణయ కాలమే వచ్చెను దాని రాళ్ళు నీ సేవకులకు ప్రియములు వారు దాని మంటిని కనికరించుదురు అప్పుడు అన్యజనులు యెహోవా నామమునకును భూరాజులందరు నీ మహిమకు భయపడెదరు."** రాజ్యములు దేవుని నామమునకు భయపడవలెనని పై వాక్యము చెప్పుచున్నది. దీని అర్థము, దేవునియొక్క స్వభావమునకు భయపడవలెను. ఆయన మహిమకు భూరాజులందరు భయపడుదురు. 16,17 వచనములలో ఈ విధంగా ఉంది,**"ఏలయనగా దేవుడు సీయోనును కట్టియున్నాడు ఆయన తన మహిమతో ప్రత్యక్షమాయెను ఆయన దిక్కులేని దరిద్రుల ప్రార్థన నిరాకరింపక వారి ప్రార్థన వైపు తిరిగియున్నాడు.** మరొక మాటలో దేవుడు సీయోనుయొక్క నిర్మాణమును సంపూర్తి చేసిన తరువాత అనగా నిరాశ్రయులైన వారి ప్రార్థనను ఆయన దృష్టియుంచిన తరువాత. నిరాశ్రయులు అనగా తమ జీవితాలలో క్రీస్తు స్వభావమునకు సంబంధము లేని భాగము తనయందు కలదని గుర్తించినవారు.

కొన్నిసార్లు మనము సణుగుతాము, ఆయనతో వాదిస్తాము. ఆయన ఆశించినది మనము చేయ నుద్దేశించము. ఈ భాగమే యేసుక్రీస్తు స్వభావము లేని భాగమైయున్నది. ఈభాగవే దేవుని రాజ్యమునకు సరిపోనిది. దీనిని గుర్తించిన మనుష్యుడు ఎలుగెత్తి దేవునికి మొఱ్ఱపెట్టినప్పుడు 17 వ వచనములో చెప్పినట్లుగా వారి ప్రార్థనవైపు ఆయన తిరుగుతాడు. నిరాశ్రయులైన వ్యక్తులు ఎవరనగా ఆత్మీయ లేమి మరియు ఆత్మీయ కొదువ కలిగినవారు అని చెప్పవచ్చు. వారిలోని కొదువను వారు గుర్తించినప్పుడు క్రీస్తులో ఐఖ్య పరచబడిన భాగము వారియందు లేదని గుర్తించినప్పుడు వారు దేవునికి ఎలుగెత్తి మొఱ్ఱపెడతారు, వారి మొఱ్ఱను ఆయన అంగీకరిస్తాడు. 20,21 వచనములలో ఈ విధంగా ఉంది, **"చెరసాలలో ఉన్నవారి మూల్గులను వినుటకును, చావునకు విధింపబడినవారిని విడిపించుటకును ఆయన తన ఉన్నతమైన పరిశుద్ధాలయమునుండి వంగి చూచెననియు ఆకాశమునుండి భూమిని దృష్టించెననియు"**

1 రాజులు 21 వ అధ్యాయము 1 వ వచనము చాలా ప్రాముఖ్యమైనది మరియు నాకు కలిగిన దర్శనములోని తోటవలె ఉన్నది. ఇది నాబోతుయొక్క తోటను గూర్చి , అది ఎక్కడ ఉన్నది, దేనికి సమీపములో ఉన్నది అనేదానిని గూర్చి చెప్పుచున్నది. దర్శనములోని తోట అద్దాలతో కప్పబడి ఒక గృహమునకు అనుకొని యున్నది. నాబోతు తోట షోమ్రోను రాజైన ఆహాబు

నగరును ఆనుకొని యున్నది. తోట మరియు గృహము నీవు నేను అయి ఉన్నాము అని దేవుడు చూపిస్తున్నాడు. మనము దేవుని ఆలయమై యున్నాము (ఏలయనగా మీరు దేవుని ఆలయమై యున్నారు, దేవుని ఆత్మ మీయందు నివశించుచున్నది. మీరు దేవుని వారును, ఆయన సొత్తయిన ప్రజలునైయున్నారు కారా?) తోట యేసుప్రభువు మనస్సు అయి ఉన్నది. దానిలో దేవుడు పనిచేయుచున్నాడు. యేసు ప్రభువు మనస్సు శరీర సంబంధమైన ప్రతీ దానిని దహించుచున్నది.

1 రాజులు 21 వ అధ్యాయము 1 వ వచనములో నాబోతు తోట ఆహాబు రాజుయొక్క నగరును ఆనుకొని యున్నట్లుగా చూస్తున్నాము. నాబోతు అనుమాటకు మొలకెత్తుట, అభివృద్ధి చెందుట, అధికముగా ఫలించుట మరియు ఉత్పత్తియగుట అని అర్థము. అనగా శ్రేష్ఠమైన విత్తనము/ దేవుని మాట అనే విత్తనము నాబోతు తోటలో నాటబడి నాబోతు లోక సంబందమైన వ్యక్తి కాక ఆత్మ సంబందమైన వ్యక్తియై ఫలించె వ్యక్తిగా ఉన్నాడు. కావున అతడు ఎంతమాత్రము లోకసంబంధి కాడు. యేసుక్రీస్తు ఫలములను ఆయన ఫలిస్తాడు. తోటలో ఆయన ఆత్మ సంబంధియైన వ్యక్తిగా ఉన్నాడు. విత్తనము లేదా వాక్యము తోట లేదా మనస్సునందు నాటబడి ఫలించి అభివృద్ధి చెంది లేదా మరిన్ని ఫలములను ఉత్పత్తి చేయును. దేవుని కొరకు మరిన్ని ఫలములను ఫలించును. అయితే నాబోతు తోట ఆహాబు ద్రాక్షావనమును ఆనుకొని యున్నది. మీరు అర్థం చేసుకోవాలని నేను నెమ్మదిగా చెప్పనుద్దేశించుచున్నాను. నీవు దేవుని తోట అయి ఉన్నావు. పరలోకపు తండ్రి తన వాక్యమనే విత్తనమును నీ మనస్సు/తోటలో నాటియున్నాడు. దేవుని రాజ్యమును గూర్చిన నక్షత్రములను అందు పొందుపరచి యున్నాడు. వారం వెంబడి వారం తన వాక్యమును, జ్ఞానమును, గ్రహింపును మరియు తెలివిని నాటుచున్నాడు. విత్తనము సంపూర్తిగా నీ మనస్సునందు నాటబడియున్నది. నీ నడకను మొదలుపెట్టినప్పుడు అది నీలో ఒక భాగముగా మారుతుంది. వాక్యముయొక్క ప్రభావము నీవు అనుభవిస్తావు, మార్పు నీలో కలుగుతుంది. నీ స్వభావమునందును ఆలోచన యందును మార్పు జరుగనారంభిస్తుంది. దేవుడు నీలో నాటినది నీవు వాడుట మొదలు పెట్టినప్పుడు అది నీలో జీవముగా మారుతుంది. దీనిని అల్పమైనదిగా దయచేసి ఎంచవద్దు. నీవు దానిని ఉపయోగించక పోయినట్లయితే దానిని పోగొట్టుకుంటావు. దేవుడు నీకు అనుగ్రహించిన తెలివిని, బుద్ధిని మరియు గ్రహింపును ఉపయోగించు. అట్లు చేసిన యెడల నీవు జీవించి ఆయనకు యిష్టమైన ఫలములను ఫలించగలవు.

నీయందు రెండు మార్గములు ఉన్నవి. సులువైనది మరియు విశాలమైనది. విశాలమార్గమునందు అనేకులు పోవుచున్నారు. వారి అంతము నాశనము. మరొక మార్గమున్నది. అది ఇరుకును మరియు ప్రయాసముతో కూడినదై యున్నది. దానిని కనుగొనువారు కొద్దిమందే. దానియందు జీవమున్నది. మనస్సులో /తోటలో శ్రేష్ఠమైన విత్తనము నాటబడినది. మనము మొలకెత్తి ఆయన వలె ఉండవలెనని ఆయన కోరుచున్నాడు. విత్తనము మొలకెత్తి ఫలించుట ప్రారంభము కాకముందే అనగా నీవు ఆత్మలో ఎదిగి, ఫలించుట ప్రారంభించిన ప్రతీ సారీ దొంగ వచ్చి దొంగిలించి, హత్య గావించి నీయందు నాశనమును కలుగ చేయుచున్నాడు. యోహాను 10:10-11 **<u>" దొంగ దొంగతనమును, హత్యను, నాశనమును చేయుటకు వచ్చును గాని మరి దేనికిని రాడు: గొఱ్ఱెలకు జీవమును కలుగజేయుటకును అది సమృద్ధిగా కలుగుటకును నేను వచ్చితినని మీతో నిశ్చయముగా చెప్పుచున్నాను. నేను గొఱ్ఱెలకు మంచికాపరిని. మంచి కాపరి గొఱ్ఱెలకొరకు తన ప్రాణమును పెట్టును"</u>** అక్కడ ఒక దొంగ ఉన్నాడు అని ఆయన చెప్పుచున్నాడు. అది మన స్వచిత్తమే. దొంగ దొంగిలించు

టకును, హత్య మరియు నాశనము చేయుటకును వచ్చియున్నాడు. ఆహాబు నాబోతు తోటను ఆశించి అతనితో అది తనకిమ్మని నాబోతుతో చెప్పెను. నాబోతు తోట ఎదిగి వికసించుట ఆహాబు చూచి అది నాకు కావలెను, నీవు నాకిచ్చిన యెడల దీనికి ప్రతిగా నీకు శ్రేష్టమైనది మరియొకటి ఇవ్వగలను, లేదా క్రయమునకు ఇమ్ము. తగిన సొమ్మును నేను నీకు ఇచ్చెదననెను. కాని నాబోతు తోటను ఇచ్చుటకు తిరస్కరించెను.

ఆహాబు షోమ్రోను రాజైయున్నాడు. షోమ్రోను అను మాటకు మిశ్రత ఆలోచనలు లేదా పవిత్రత లేని ఆలోచనలు కలిగిన వ్యక్తి అని అర్ధము వచ్చును. శరీరానుశారియైన రాజుగా అతడు ఉన్నాడు. తను స్వార్ధమును అధికముగా ప్రేమించియున్నాడు. అతను పంచేంద్రియములకు బానిసయై జీవించుచున్నాడు. నాబోతు తన తోటను ఇచ్చుటకు తిరస్కరించుట వలన అతను కలత చెందిన వాడుగా కనబడుచున్నాడు. నాబోతు తన తోటను ఇవ్వనందున తన వాంఛ తీర్చబడలేదు. నాబోతు తన తోట ఇవ్వనంతకాలము తన వాంఛ తీరదు. ***నీ ద్రాక్షాతోట నా నగరును అనుకొని యున్నది కావున అది నాకు కూరతోటకిమ్ము***. మరొక మాటలో చెప్పవలెనంటే, నీతోటను నాకిమ్ము. దానియందు నా విత్తనములు లేదా నా ఆలోచనలు నాటెదను - నీ మనస్సు నాకు కావలెను. అది అవినీతికిని, స్వార్ధమునకును నేను దానిని ఉపయోగించెదను. నా శరీర వాంఛలను దాని ద్వారా తీర్చుకొందును కాబట్టి నాబోతు, నీతోటను నాకిమ్ము.

కాని నాబోతు ఆహాబు మాటను వినలేదు. స్వచిత్తమునకు విముఖుడయ్యాడు. స్వార్ధము నాబోతు తోటను అందుకొనలేక పోయింది. నాబోతు తిరస్కరించినందున ఆహాబు తన గృహమునకు వెళ్ళి మూతి ముడుచుకొని భోజనము చేయకుండెను. అప్పుడు ఆ స్త్రీ (యెజెబెలు) లోనికి ప్రవేశించి అతనితో మాటలాడ నారంభించెను. శరీరానుసారమైన మనస్సు అతని కుండినందున అతని ఆలోచనలు దానికి అనుగుణముగానే కొనసాగినవి. శరీరానుసారమైన మనస్సు దేవునికిని, ఆత్మచేత నడిపించబడుచున్న మనుష్యుని తోను వైరము కలిగియున్నది (నాబోతు ఆత్మ సంబంధిగా చూపబడుచున్నాడు). ఆహాబు ఆ స్త్రీ వైపు మరలి నాబోతును చంపి అతని తోటను దొంగిలించుటకు కుట్ర పన్నియున్నాడు. తన నగరును (హృదయము లేదా శరీరేఛ్ఛ) ఆనుకొని యున్నందున అతడు దానిని కోరుచున్నాడు. మరి శ్రేష్టమైన తోటనుదానికి బదులుగా ఇస్తానని నాబోతుతో వాగ్దానం కూడా చేసియున్నాడు. తనలో తాను ఈలాగు చెప్పుకొనుచున్నాడు. నీవు నాకు అతి సమీపముగా ఉన్నావు. నా ఆలోచనలు (స్వచిత్తము) ఈ స్థలములో పెరగ వలెనని ఆశిస్తున్నాను.

యేసు ఈ విధంగా చెప్పెను, గోధుమ గింజ భూమిలో పడి చావకుండిన యెడల అది ఒంటిగానే యుండును. అది చచ్చిన యెడల విస్తారముగా ఫలించును. తన ప్రాణమును ప్రేమించు వాడు దానిని పోగొట్టుకొనును. ఈ లోకములో తన ప్రాణమును ద్వేషించినవాడు నిత్య జీవము కొరకు దానిని కాపాడుకొనునని మీతో నిశ్చయముగా చెప్పుచున్నాను (యోహాను 12:24-25). ప్రభువు ఉద్దేశ్యములో, నీవు నీ ప్రాణమును లేదా శరీరేఛ్ఛలను హత్తుకొనినట్లయితే నీవు దానిని పోగొట్టుకుంటావు. శరీరానుసారంగా చచ్చినయెడల నిత్యజీవము సంపాదించుకొందువు.

ఆహాబు నాబోతును ఈ విధముగా బ్రతిమలాడుచున్నాడు, **" ఆహాబు నాబోతును పిలిపించి - నీ ద్రాక్షతోట నా నగరును ఆనుకొని యున్నది గనుక అది నాకు కూరతోటకిమ్ము దానికి బదులుగా దానికంటె మంచి ద్రాక్షతోటను నీకిచ్చెదను, లేదా నీకు అనుకూలమైన యెడల దానిని క్రయమునకిమ్మని అడిగెను. అందుకు నాబోతు - నా పిత్రార్జితమును నీకిచ్చుటకు నాకు ఎంతమాత్రమును వల్లపడదని చెప్పగా** ( 1 రాజులు 21 :2-3). నాబోతు నా పిత్రార్జితమును

నేను పోగొట్టుకొనను అని చెప్పెను. అతను తన పిత్రార్జితమును గూర్చి మాటలాడుచుండెను. నీ పిత్రార్జితము ఏది? దేవుడే! దేవుని సంపూర్ణత్వము, దేవుని మహిమయు ఆయనవై యున్నవి. ప్రభువైన యేసుక్రీస్తు యొక్క సంపూర్ణ స్వరూపమును, ఆయన పోలిక చొప్పున మనము అగువడవలెను. అది నీ స్వాస్థ్యమైయున్నది. నాబోతు ఈలాగు మాట్లాడెను - ఇది నాకు దూర మవును గాక! అట్లు చేసిన యెడల న్యాయముగా నాకు చెందవలసిన స్వాస్థ్యము వదలినవాడనవుదును.

ఏశావును గురించి నీకు గుర్తుందా? ఒక పూట కూటికొరకు తన జ్యేష్టత్వమును అమ్మివేసెను. శరీరేచ్ఛను నెరవేర్చుకొనుటకు తన ఆత్మను అమ్మివేసెను. తన స్వాస్థ్యమును పొందబోవు సమయంలో అతడు తన జ్యేష్టత్వమును అమ్మివేసెను. అది ఒకసారి జరిగిన తరువాత తిరిగి సంపాదించుకొనుట అసాధ్యము అని ఈ భాగము తెలియచేస్తుంది.

మీ రక్షణ పోగొట్టుకొందురని నేను చెప్పుటలేదు అని దయచేసి మీరు గ్రహించవలెను. యేసుక్రీస్తు ద్వారా వచ్చు స్వాస్థ్యము మీ జన్మహక్కు అయి ఉన్నది . అది మీరు పోగొట్టుకొనవద్దని నేను మీకు చెప్పుచున్నాను. **వెల ఎంతైనప్పటికిని నాబోతు తన స్వాస్థ్యమును అమ్ముటకు** ఒప్పుకొనలేదు. 1 రాజులు 21:4 **నా పిత్రార్జితము నీకియ్యనని యెజ్రెయేలీయుడైన నాబోతు తనతో చెప్పెను**

అపవాది చేత శోధించబడుటకు ప్రభువు ఆత్మచేత అరణ్యములోనికి కొనిపోబడెను. శోధింపబడుటకు ఆయన అక్కడ ఉంచబడెను.(శోధించబడి పరీక్షించబడెను) తన జీవితములోని ప్రతీ భాగము పరిశోధనకు గురి యూయెను. శోధన నీ మనస్సులో జరుగుతుంది. నీ స్వచిత్తము(సాతాను) నీ దగ్గరకు వచ్చి ఇది చెయ్యి, అది చెయ్యి అని, నీవు ఈలాగు చేసినయెడల ఈ భూలోకమంతటిని నేను నీకిచ్చెదను. నీవు వంగి నమస్కరించి, నా సేవ చేసిన యెడల (స్వార్ధమునకు లేదా స్వచిత్తమునకు) సమస్తము నీకు అప్పగించెదను.

యేసుక్రీస్తు ఆయన జీవితములో మనలాగే ప్రతీ భాగములోనూ శోధించబడినవాడుగా ఉన్నాడు కాని ఆయన పాపము చేయలేదు. ఆయన మనవలే శోధించబడియున్నాడు కాని ఆయన ఎవరు? ఏమైయున్నాడు అనే విషయమును మరచిపోలేదు. ఆయన స్వచిత్తము ద్వారా కాక దేవుని ఆత్మద్వారా తనను తాను ప్రత్యక్షపరచుకున్నాడు. ఆయున స్వచిత్తము మరియు ఆయనకొరకు పనిచేయుటకు రాలేదు కాని తండ్రి చిత్తమును, తండ్రి కొరకు పనిచేయుటకు ఆయన వచ్చి యున్నాడు. వాక్యమైయున్న దేవుడు శరీరధారిగా వచ్చెను. ఆయన ఎవరో ఆయనకు తెలుసు. ఈ లోకమునకు ఆయున పంపించబడియున్న ఉద్దేశ్యము ఎరిగినవాడై శోధకుడు అయినటువంటి సాతానుతో యేసు ఈ విధముగా చెప్పియున్నాడు. **"యేసు వానితో - సాతానా పొమ్ము...ప్రభువైన నీ దేవునికి మ్రొక్కి ఆయునను మాత్రమే సేవింపవలెను అని వ్రాయబడియున్నదనెను." (మత్తయి 4:10)**

దేవుని తోటలో పని చేయుటకు ఆయున మాత్రమే నిర్దేశించబడి యున్నాడని యేసుకు తెలుసు. ఆయన తండ్రి వ్యవసాయకుడు అని ప్రభువుకు తెలుసు. తొలకరి వర్షము, కడవరి వర్షము ద్వారా భూమిమీద ప్రశస్థమైన ఫలములకొరకు ఆయన సహనముతో ఎదురు చూస్తున్నాడు. యేసు ఆయన స్వచిత్తమునకు కాక దేవుని సేవించుటకు ఆయున వచ్చి యున్నాడు. **"యేసు ఈలాగు చెప్పెను - నా యిష్టము నెరవేర్చుకొనుటకు నేను రాలేదు, నన్ను పంపినవాని చిత్తమును నెరవేర్చుటకే పరలోకమునుండి దిగి వచ్చితిని"** (యోహాను 6:38). సిలువకు వెళ్ళేముందు గెత్సెమనె తోటలో తండ్రితో మాట్లాడుచున్నప్పుడు కూడా ప్రభువు ఈ విధముగా అన్నాడు- **"నాయిష్టము కాదు, నీ చిత్తమే సిద్ధించునుగాక"** మరణము, పునరుత్థానము రెండూ, ఆయున పొదబోవుచున్న సంగతి ఆయనకు తెలుసు. ఆయున మరణ

పునరుత్థానములు రెండూ కూడా తోటలోనే చోటు చేసుకున్నాయి. శరీరము విషయములో నీవు ఎంత ఎక్కువగా మరణిస్తే అంత ఎక్కువగా ఆయన పునరుత్థాన శక్తి నీకు అనుగ్రహించ బడుతుంది.

నాబోతు ఆహాబు మాట వినలేదని, తన స్వచిత్తమునకు లోబడలేదని ఆహాబుకు తెలుసు. యెజెబెలు స్వ చిత్తమునకు ప్రతీకగా ఉంది. ఆహాబు చాలా విచారముతో ఇంటిలోనికి వచ్చియున్నాడు. ఏందుకనగా స్వచిత్తమును గనుక నెరవేర్చు కోలేకపోయినట్లయితే అది దుఃఖముగా మారుతుంది. దేవుడు కలుగ చేసుకుని నీవు నీ స్వచిత్తమును చేయకుండా ఆటంక పరచబడినప్పుడు నీ ఆత్మ దుః ఖముగా మారుతుంది. అప్పుడు నీతో “నీవు నన్ను పోషించుట లేదు అని చెప్తుంది”.

1 రాజులు 21:3-7 వ వచనము వరకు ఈ విధముగా ఉంది,“ **అందుకు నాబోతు-నాపిత్రార్జితమును నీకిచ్చుటకు నాకు ఎంతమాత్రమును వల్లపడదని చెప్పగా-నా పిత్రార్జితమును నీకియ్యనని యెజ్రెయేలీయుడైన నాబోతు తనతో చెప్పినదానిని బట్టి ఆహాబు మూతి ముడుచుకొనిన వాడై కోపముతో తన నగరునకు పోయి మంచముమీద పరుండి యెవరితోను మాటలాడకయు భోజనము చేయకయు ఉండెను. అంతట అతని భార్యయైన యెజెబెలు వచ్చి - నీవు మూతి ముడుచుకొనినవాడవై భోజనము చేయక యుండెదవేమని అతనినడుగగా, అతడు ఆమెతో ఇట్లనెను - నీ ద్రాక్షతోటను క్రయమునకు నాకిమ్ము, లేక నీకు అనుకూలమైన యెడల దానికి మారుగా మరియొక ద్రాక్షతోట నీకిచ్చెదనని యెజ్రెయేలు వాడైన నాబోతుతో నేను చెప్పగా అతడు నా ద్రాక్షతోట నీకియ్యననెను. అందుకతని భార్యయైన యెజెబెలు - ఇశ్రాయేలులో నీవిప్పుడు రాజ్య పరిపాలనను చేయుటలేదా? లేచి భోజనము చేసి మనన్సులో నంతోషముగా ఉండుము,**(లేచి నీయిష్టాన్ని నీవు నెరవేర్చుకో) **నేనే యెజ్రెయేలీయుడైన నాబోతు ద్రాక్షతోట నీకిప్పించెదనని అతనితో చెప్పి”**, మరొక మాటలో చెప్పవలెనంటే యేసుక్రీస్తు యొద్దకు సాతాను ఈ విధంగానే వచ్చి శోధించెను. “ నీవు నాకు మ్రొక్కినట్లయితే నేను నీకు ఈ లోకములో ఉన్నదంతయు ఇస్తాను”.

నాబోతు తన జన్మహక్కు/ స్వాస్థ్యము అమ్ముటకు తిరస్క రించినందున ఆహాబు ఇంటికి వెళ్ళి కోపగించుకొని మూతి ముడుచుకొని తన మంచము మీద పరుండి ఎవరితోను మాటలాడకయు భోజనము చేయకయు ఉండెను. అకస్మాత్తుగా అతని భార్య యెజెబెలు వచ్చి అతనితో మాటలాడ సాగెను. “ఎందుకు విచారముగా ఉన్నావు? ఎందుకు నీ శరీర అకలిని నీవు తీర్చుకోవడంలేదు?” ఆమె అలా అనగానే ఏమి జరిగింది? యెజెబెలు/స్వచిత్తము ఈ విధంగా అంటుంది, “ఇశ్రాయేలులో నీవు రాజ్య పరిపాలన చేయుట లేదా?” ఆమె మట్లాడుచూ ఆహాబు ఏమైయున్నాడో, అతని స్థితి యేమిటో(అతని అహంకార స్థితిని) గుర్తు చేస్తుంది. “ ఇశ్రాయేలు రాజ్యమంతటిని పరిపాలించువాడవు నీవే కదా, నీవే ఈ రాజ్యానికి అధిపతివి”. తరువాత యెజెబెలు నాబోతు ద్రాక్షవనమును ఆహాబుకు ఏ విధంగా ఇప్పించాలో కుట్ర పన్నటం మొదలుపెట్టినది.

యోహాను 10:10 లో ఈ విధముగా ఉన్నది. “ **దొంగ దొంగతనమును హత్యను నాశనమును చేయుటకు వచ్చును గాని మరి దేనికిని రాడు,”** ఇదే పరిస్థితి ఇక్కడ జరుగుతుంది. స్వచిత్తము ఒక ఒప్పందమునకు వచ్చినది. 1 రాజులు 21 వ అధ్యాయములో నాబోతు చంపబడి, అతని తోట దొంగిలించబడి ఆహాబుకు ఇవ్వబడింది. మనము మన స్వచిత్తము చెప్పినది విని, దానికి లోబడినప్పుడు, మన స్వచిత్తముతో ఐఖ్యమైనప్పుడు (ఒప్పందమునకు వచ్చుట) దేవుని ఆత్మనుండి వేరుచేయబడతాము. మనము ఈ విధముగా చేసినప్పుడు ఇది మరణమునకు దారితీయును. ఆత్మీయ మరణము మనలో చోటు చేసుకుంటుంది. మనము ఇలా చేసినప్పుడు ప్రభువు వాక్యాన్ని

తిరస్కరించి ఈ విధముగా అంటాము, " నేను ఆ మార్గములో నడువ వలసిన అవసరం లేదు, నా జన్మహక్కు మరియు నా స్వాస్థ్యము నాకు అవసరంలేదు, నాకు అది కావాలి లేదా ఇది కావాలి అంటాము. దేవుడా! నన్ను శ్రమపెట్టవద్దు, నీ సన్నిధిలో ఉండి నీకు విధేయత చూపటం నాకు ఇష్టం లేదు, కేవలం నా సంతోషము కొరకై నా సొంత విషయాలు నేను చేసుకోవాలను కుంటున్నాను అని అంటాము. మనము ఈ విధంగా చేసినట్లయితే, దేవుడు ఏమి కోరుకుంటున్నాడో దానిలో మనము ఉండలేము. తండ్రికి విధేయత చూపించుట అనేది చాలా ప్రాముఖ్యము.

మనలో రెండు మార్గములు ఉన్నవని ఎవరైతే పంచేంద్రియ ములను అనుసరించి శరీరాను సారముగా జీవిస్తారో వారు నాశనము అనే మార్గములో ఉన్నారు అని దేవుడు నాతో మాట్లాడియున్నాడు. **నీవు ఏమి విత్తుదువో ఆ పంటనే కోయుదువు! నీవు ఆత్మను బట్టి విత్తినట్లయితే నిత్యజీవమనే పంటను కోయుదువు. శరీరేచ్ఛలను బట్టి విత్తినట్లయితే శరీరమునుండి క్షయమను/మరణమను పంటను కోయుదువు.** ఇది చాలా సులువైనది. దేవుని న్యాయవిధులు సత్యమైనవి,అవి నిత్యము ఉండేవి. ఆయన నిన్న, నేడు, నిరంతరము ఏకరీతిగా ఉన్నవాడు.

దేవుని తోటయైన నీయందు ఆయన పని చేస్తున్నప్పుడు నీయందు పునర్నిర్మాణము జరిగించును. మొదట తోట విడిచిపెట్టబడినదిగా ఉంటుంది. దేవుని దగ్గరకు మొదట మనము వచ్చినప్పుడు అదేవిధముగా ఉండే వారము. మనము నిస్సారమైన స్థితిలో ఉంటూ, ముళ్ళు తప్ప మనలో ఇంకేమీ కనిపించేవికాదు. ఎందుకు? ఎందు కనగా పంచేంద్రియముల ననుసరించి శరీరానుసారముగా మనమందరము నడిచేవారము. అంధకార సంబంధ మయిన అధికారములో నడుస్తూ, స్వార్థపూరితమైన జీవితాన్ని ఉత్పత్తి చేసేవారము. కాని దేవుడు ఆయన ప్రేమకలిగిన కౌగిలిలోనికి మనలను తీసుకుని ఆయన విత్తనము/ వాక్యమును మన మనస్సు అనే తోటలో నాటుచూ అవి తిరిగి జన్మించి, మనము మార్పు చెందునట్లుగా ఆయన సహాయం చేస్తున్నాడు. తద్వారా మన స్వభావము, మన ఆలోచన, మన ప్రవర్తనలో మార్పు రావటం మొదలవుతుంది.

మనము అడవి గుబ్బములవలె ఉన్నాము, కళ్ళెమును ఆయన చేతిలో ఉన్నది. మనలోని అనేకమైన విషయాలు తొలగించబడవలసి ఉంది. ఆయన ప్రేమ, దయ కనికరములతో మనలను పోషించుటకు చాలా సమయమును ఆయన మనకొరకు వినియోగిస్తున్నాడు. తరువాత సమయము వచ్చినప్పుడు ఆయన మనలను వెనుకకు లాగి స్వేచ్ఛగా మనలను వదిలివేసి మనయెడల ఆయన శ్రద్ధతీసుకొనకుండా మనలను ఆయన నిర్లక్ష్యము చేసినప్పుడు సహితము మనము ఆయనను వెంబడించి, ఆత్మానుసారముగా నడిచినట్లయితే మనము దేవుని కుమారులముగా ఉంటాము. ఆయన స్వేచ్ఛను ఇచ్చి నీ యిష్టమునకు నిన్ను వదిలివేస్తాడు. నీ స్వచిత్తమును అనుసరించి నిస్సారమైన ప్రదేశము మరియు అగ్నిగుండములోనికి వెళతావో, లేదా నీతిఫలములను ఫలించి దేవుని రాజ్యము స్వతంత్రించుకొని ఏదేను వనమునకు /ప్రభువు సౌందర్యమునకు తిరిగి వెళతావో నీకే వదిలివేసాడు. తండ్రి హృదయ వాంఛ ఏదిఅనగా ఆయన బిడ్డలు ఆయన కుమారునిపోలి"తండ్రీ నాయిష్టము కాదు నీ చిత్తమే నెరవేరనీ అని చెప్పేవారిగా ఉండాలి".

చాలామంది తండ్రి చిత్తమును వదిలి తమ స్వంత చిత్తములను ఎన్నుకొన్న వారిని నేను చూచితిని. ఎందుకు వారు అలా చేసియున్నారు అనగా వారిలో ఉన్న ఆశలు వారిని విశాల మార్గమునకు నడిపిస్తున్నాయి. వారి యిష్టాలను నెరవేర్చుకునే నాశన మార్గమునకు వారు తిరిగి వెళ్ళు చున్నారు. కొంతమంది రెండు మార్గములలోను నడవటానికి ప్రయత్నిస్తున్నారు. ఒక అడుగు లోకములోను, మరొక అడుగు

యేసుతోను నడుచుటకు ప్రయత్నిస్తున్నారు. వారు ఇద్దరు యజమానులకు దాసులుగా ఉండుటకు ప్రయత్నిస్తున్నారు. అలా చేసినప్పుడు వారి మనసులు అనే తోటలో కలుపుమొక్కలు ఎదిగి వారిలో దేవుని వాక్యమునకు మరియు క్రీస్తు ఫలములకు చోటులేకుండా చేస్తాయి. ఇలాంటివారు దేవుడు ఆశిస్తున్న దానిని చేయలేక తమ జీవితాలను ప్రయాసపరచుకుంటున్నారు. కాబట్టి ఇలాంటివారికి దేవుడు స్వేచ్ఛను ఇచ్చి ఆయనకంటె ఎక్కువగా వారు దేనిని ఆశిస్తున్నారో దానివైపు తిరుగునట్లుగా దేవుడు వారిని విడిచి పెడుతున్నాడు. ఇలాంటి వారి తోటలో , మార్గములో విపరీతమైన కలుపు మొక్కలు పెరుగుతాయి. వారు మరల దేవుని యొద్దకు వచ్చి, అలాగే ప్రభువా! " నా యిష్టము నీ దగ్గర పెడుతున్నాను. నా యిష్టము కాదు నీ చిత్తమే నా జీవితములో, నా జీవితము ద్వారా జరుగనిమ్ము" అని చెప్పేవరకు వారి జీవితంలో శాంతి సమాధానములు ఉండవు.

అప్పుడు దేవుడు వారిలో గొప్ప కార్యము చేస్తాడు. వారి మనస్సు అనే తోటను ఆక్రమించి, దేవునిలో వారు కలిగియున్న శాంతిని సమాధానమును దొంగిలించి అయోమయస్థితికి తీసుకుచ్చిన కలుపు మొక్కలనుండి/ సొంత ఆలోచనలనుండి దేవుడు వారిని విడిపించి శుద్ధి చేస్తాడు. మరొకసారి వారిజీవితాలలో/వారి తోటలో దేవుని వాక్యము/విత్తనము నాటబడుతుంది. సుర్యకాంతిలో/కుమారుని కాంతిలో మనము ఉండునట్లు చేసి, అవగాహన అనే వర్షపు జల్లును మనమీద కుమ్మరించి విత్తనము/దేవుని వాక్యము మొలకెత్తి, ఎదిగి ఫలములను ఫలించునట్లు ఆయన చేస్తాడు. దేవుడు వ్యవసాయకుడైయున్నాడు. యాకోబు 5:7 ఈ విధముగా సెలవిస్తుంది. **" నా సహోదరులారా ప్రభువు రాకడకొరకు ఓపిక కలిగి యుండుడి, చూడుడి, వ్యవసాయకుడు తొలకరి వర్షమును కడవరి వర్షమును సమకూడు వరకు విలువైనభూఫలము నిమిత్తము ఓపికతో కాచుకొనుచు దానికొరకు కని పెట్టునుగదా".**

యెజెబెలు, ఆహాబు కలసి నాబోతునుండి అతని తోటను దొంగిలించుటకు కుట్ర పన్ని నాబోతును చంపియున్నారు. అయితే దానికి కూడా వారు మూల్యం చెల్లించవలసి వచ్చింది. వారు నాశన మార్గంలో ఉన్నారు కావున భయంకరమైన మరణమును పొందారు. యెజెబెలు అను మాటకు అర్ధము కన్యక. దేవుడు నీ ఆత్మ వైపు చూచినప్పుడు అది కన్యకగా అనగా పరిశుద్ధత కలిగినదిగా ఉండాలి. యెజెబెలుకు ఆత్మీయమైన భర్త లేడు. ఇశ్రాయేలు దేవుడైన ప్రభువుతో ఐఖ్యతను ఆమె కోరుకొనలేదు. ప్రభువుతో సంబంధము ఉండుటకు బదులు, ఈలోక సంగతులకు తనను తాను ఇచ్చివేసుకొనెను. ఆత్మీయ అర్ధంలో చెప్పినట్లయితే ఆమె అనేకమంది ప్రేమికులను కలిగి వ్యభిచారిగా ఉంది. ఆమె ఆత్మలో దేవుడు ఉండవలసిన స్థానంలో అనేకమైన ఇతర విషయములను ఉంచుకొంది. ఎవరైనా సరే, దేవుని కంటె ఎక్కువగా ఎవరిని ప్రేమించినా లేక ఏ విషయాన్ని ప్రేమించినా వారు ఆత్మీయ వ్యభిచారముతో పాటు విగ్రహారాధన కూడా చేస్తున్నారు. మన జీవితాలలో దేవుని యెదుట వేరేది ఏదీ ఉండ కూడదు. యెజెబెలు నాశన మార్గమును ఎంచుకొన్నది.

దేవుని ఆత్మ నిన్ను నడిపిస్తున్నప్పుడు నీవు జీవమును అనుభవిస్తావు. కాని నీ స్వచిత్తము నిన్ను నడిపించినప్పుడు అది మరణమునకు నడిపిస్తుంది. ఇది సులభమైనది. ప్రభువు చేత శుద్ధి చేయబడుటకు, మార్చబడుటకు ఇష్టపడేవారు కొందరు ప్రభువుకు ఉన్నారు. ఈలాంటివారిలో ప్రభువు సౌందర్యము కనబడుతుంది.

యెహెజ్కేలు 36:34-36 లో ఈ విధంగా ఉంది. **" మార్గస్థుల దృష్టికి పాడుగాను నిర్జనముగానున్న యీ పట్టణములు నివాసులతో నిండి ప్రాకారములు గలవాయెననియు జనులు చెప్పుదురు. అప్పుడు యెహోవానైన నేను పాడైపోయిన స్థలములను కట్టువాడననియు, పాడైపోయిన స్థలములలో చెట్లను నాటువాడననియు మీ చుట్టు శేషించిన**

**అన్యజనులు తెలిసుకొందురు. యెహోవానైన నేను మాట యిచ్చియున్నాను, నేను దాని నెరవేర్తును."**

నీ స్థలము / తోట ఒకసారి పాడైపోయినప్పటికి, దేవుడు దానిని సేద్యపరచి ఏదేను వనమువలె చేస్తాడు. దేవుడు నీతోటను/వనమును పూర్తిగా ఏదేను వనమువలె/క్రీస్తు స్వరూపములోనికి మార్చినప్పుడు భూమిమీద ఉన్న సమస్తజనులు మీలోని ప్రభువు సౌందర్యమును చూచుట మాత్రమేకాదుగాని దేవుడు మీలో తీసుకు వచ్చిన ఆ గొప్ప మార్పును కూడా వారు తెలుసు కుంటారు.

ఈ విషయానికి సంబంధించిన మరికొన్ని లేఖనాలను దేవుడు నాకిచ్చియున్నాడు. **యోబు 40:10 ఆడంబర మహాత్యములతో నిన్ను నీవు అలంకరించుకొనుము గౌరవ ప్రభావములను ధరించుకొనుము. కీర్తనలు 27:4 యెహోవాయొద్ద ఒక్క వరము అడిగితిని దానిని నేను వెదకుచున్నాను. యెహోవా ప్రసన్నత ను చూచుటకును ఆయన ఆలయము లో ధ్యానించుటకును నా జీవిత కాలమంతయు నేను యెహోవా మందిరములో నివసింపగోరు చున్నాను. కీర్తనలు 102:13 నీవు లేచి సీయోనును కరుణించెదవు. దానిమీద దయచూపుటకు కాలము వచ్చెను నిర్ణయ కాలమే వచ్చెను. కీర్తనలు 90:17 మాదేవుడైన యెహోవా ప్రసన్నత మామీదనుండునుగాక మాచేతిపనిని స్థిరపరచుము. యిర్మియా 31:11-12 కూడా ఈ విధముగా చెప్తుంది. యహోవా యాకోబు వంశస్థులను విమోచించు చున్నాడు. వారికంటె బలవంతుడైన వారి చేతిలోనుండి వారిని విడిపించు చున్నాడు. వారు వచ్చి సీయోను కొండమీద ఉత్సవ ధ్వని చేతురు, యెహోవా చేయు ఉపకారమును బట్టియు, గోధుమలను బట్టియు ద్రాక్షరసమును బట్టియు తైలమును బట్టియు, గొఱ్ఱెలకును పశువులకును పుట్టు పిల్లలను బట్టియు సమూహము లుగా వచ్చెదరు వారిక ఎన్నటికిని కృషింపక నీళ్ళు పారు తోటవలె ఉందురు.**

దేవుడు మనలో ఆయన పనిని పూర్తిచేసినప్పుడు ఇక అక్కడ దుఃఖము ఉండదు, కన్నీరు ఉండదు. ఎందుకనగా బూడిదెకు ప్రతిగా దేవుడు నీకు సౌందర్యమును ఇచ్చుచున్నాడు. కీర్తనలు 17:15 **"నేనైతే నీతిగలవాడనై నీముఖ దర్శనముతో నా ఆశను తీర్చుకొందును"**. "మరొక మాటలో దావీదు ఈ విధముగా చెప్తున్నాడు, దేవా, నేను నీ స్వరూపములోనికి (పోలికలోనికి) వచ్చేంతవరకు నా ఆశ తీరదు"

సొలొమోను రచించిన పరమగీతములు పూర్తిగా క్రీస్తులో మనకుండ వలసిన ప్రేమ సంబంధ మును గురించి మాట్లాడు చున్నది. షూలమ్మీతి స్త్రీ మన ఆత్మకు ప్రతీకగా ఉంది, క్రీస్తు పెండ్లికుమారునికి ప్రతీకగా 5 వ అధ్యాయము 1 వ వచనములో చెప్పబడింది. **" నా సహోదరీ, ప్రాణేశ్వరీ, నా ఉద్యాన వనమునకు నేను ఏతెంచితిని నా జటా మాంసిని నా గంధవర్గములను కూర్చుకొనుచున్నాను తేనెయు తేనెపట్టును భుజించుచున్నాను."** ఇచ్చట ఆయన నా సహోదరీ, నా ప్రాణేశ్వరీ అని పిలుస్తున్నాడు. ఆమె (మనము) ఆయన తోటయై యున్నాము, మనము క్రీస్తు ఆత్మలో నడుస్తున్నప్పుడు, క్రీస్తు మనస్సుతో నడుస్తున్నప్పుడు మనతోటలో ఫలించిన భూఫలము నిమిత్తము ఆయన పండుగ చేసుకునేవాడుగా ఉన్నాడు. ఇచ్చట క్రీస్తు, ఆయన తోటలో తేనెపట్టును భుజించుచున్నాడు. తేనెపట్టు ఆయన తోటలోనుండి (మననుండి) ప్రవహించే దేవుని జ్ఞానము, తెలివియైయున్నవి.

ఆయన అంటున్నాడు, **" నా జటామాంసిని నా గంధవర్గములను కూర్చుకొనుచున్నాను. తేనెయు తేనెపట్టును భుజించుచున్నాను క్షీరసహిత ద్రాక్షారసము పానము చేయుచున్నాను". ఇచ్చట ప్రభువు మనలో ఏవిధముగా ఆనందిస్తాడో తెలియచేస్తున్నాడు. నీవు ప్రభువులో ఐఖ్యమైనప్పుడు ఆత్మఫలముల చేత ఒకరికొకరు భాగస్వాములుగా ఉండి పోషించుకుంటారు(ఆయనలో నీవు నీలో ఆయన), ఏక మనస్సుతో నడుస్తారు. ఇచ్చట మన ఆత్మ ఆయన/**

**క్రీస్తుతో ఏకమవుటను గూర్చి వివరించబడుతుంది. మన ఆత్మ ఆయన చేత పోషించ బడుచున్న సమయంలో ఆయనలో భాగ స్వాములుగా ఉండి ఆత్మ ఫములను ఉత్పత్తి** చేయవలసిఉంది.

పరమగీతములు 4:15-16 ఈ విధముగా చెప్తుంది, **నా సహోదరీ ప్రాణేశ్వరీ, నీవు ఉద్యాన జలాశయము ప్రవాహజలకూపము లెబానోను పర్వత ప్రవాహము. ఉత్తర వాయువూ, ఏతెంచుము, దక్షిణవాయువూ, వేంచేయుము. నా ఉద్యానవనము మీద విసరుడి దాని పరిమళములు వ్యాపింపచేయుడి. నా ప్రియుడు తన ఉద్యానవనము వేంచేయునుగాక తన కిష్టమైన ఫలములనతడు భుజించును గాక.**

పరమగీతములు 5:1 లో ఆయన తోటకు ఆమెను పిలుస్తూ ఆమెతో ఈ విధముగా చెప్తున్నాడు, **" సఖులారా, లెస్సగా పానము చేయుడి"** ఇచ్చట ఆయన తన పెండ్లి కుమార్తెతో/మనతో మూయబడిన జలములను పానము చేయమని చెప్తున్నాడు. యోహాను 4:14 ''నేనిచ్చు నీళ్ళు త్రాగు వాడెప్పుడును దప్పిగొనడు, నేను వానికిచ్చునీళ్ళు నిత్య జీవమునకై వానిలో ఊరెడి నీటి బుగ్గగా ఉండునని ఆమెతో చెప్పెను." జెకర్యా 14:8 " ఆ దినమున జీవ జలములు యెరూష లేములోనుండి పారి సగము తూర్పు సముద్రమునకును సగము పడమటి సముద్రమునకును దిగును. వేసవి కాలమందును చలికాలముందును ఆలాగునే జరుగును. యాకోబు 5:7 వ్యవసాయకుడు/తండ్రి తొలకరి వర్షము(తూర్పుసముద్రము) కడవరి వర్షము(పడమటి సముద్రము) సమకూడు వరకు విలువైన భూఫలము నిమిత్తము ఏవిధముగా కనిపెట్టుకుని యున్నాడో ఈ వచనము తెలియ చేస్తుంది. యెషయా 58:11 ఈ విధముగా చెప్తుంది, " యెహోవా నిన్ను నిత్యము నడిపించును క్షామకాలమున ఆయన నిన్ను తృప్తిపరచి నీయెముకలను బల పరచును. నీవు నీరు కట్టిన తోటవలెను ఎప్పుడును ఉబుకుచునుండు నీటి ఊటవలెను ఉండెదవు". పరమగీతములు 4:12 కూడ ఈ విధముగా తెలియచేస్తుంది, నా సహోదరీ, నా ప్రాణేశ్వరీ, మూయబడిన ఉద్యానవము మూత వేయబడిన జలకూపము. మనలో మూయబడిన జల ఊట ఉంది. ప్రతీ ఒక్కరిలోను ఈ ఊటలు ఉన్నాయి, కాని ఇంతవరకు వాటిని ఎలా ప్రవహింపచేయాలో తెలియని స్థితిలో ఉన్నాము. అయినను యెషయా గ్రంథము 35: 7-10 లో ఈ విధముగా చెప్పబడినది, " ఎండ మావులు మడుగులగును ఎండిన భూమిలో నీటి బుగ్గలు పుట్టును నక్కలు పండుకొనిన వాటి ఉనికిపట్టులో జమ్మును తుంగగడ్డియు మేతయు పుట్టును. ఆక్కడ దారిగా రాజమార్గము ఏర్పడును అది పరిశుద్ధ మార్గమనబడును. అది అపవిత్రులు పోకూడని మార్గము అది మార్గమున పోవు వారికి ఏర్పరచ బడును. మూఢులైనను దానిలో నడచుచు త్రోవను తప్పకయుందురు. ఆక్కడ సింహముండదు క్రూర జంతువులు దాని ఎక్కవు, అవి ఆక్కడ కనబడవు. విమోచింపబడినవారే అక్కడ నడచుదురు యెహోవా విమోచించినవారు పాటలు పాడుచు తిరిగి సీయోనుకు వచ్చెదరు. వారి తలమీద నిత్యానందముండును వారు ఆనంద సంతోషములు గలవారై వచ్చె **దరు. దుఃఖమును నిట్టూర్పును ఎగిరిపోవును"** యెషయా 41:19 (కెజెవి) కూడా ఈ విధముగా చెప్తుంది. **"చెట్లు లేని మెట్టలమీద నేను నదులను పారజేసెదను లోయలమధ్యను ఊటలను ఉబుక చేసెదను అరణ్యమును నీటి మడుగుగాను ఎండిన నేలను నీటిబుగ్గలగాను చేసెదను."** ఈ ప్రవాహము, ఊటలు, బావులు ఇవన్ని క్రీస్తు నీటిమడుగులు. అవి నీలోపల ఉన్నాయి. నీవు ఆయనతో ఐఖ్యమైనప్పుడు అవి ఉబికి ఇతరులు వాటిని/జీవజలములను త్రాగునట్లుగా వారి దగ్గరకు వస్తాయి. కాని ఆయన సమయంలో ఈ ప్రవాహములు, ఊటలు మరియు బావులు నదులుగా ప్రవహిస్తాయి. ఈ జీవనదులు జనముల యొద్దకు ప్రవహిస్తాయి. ఆదికాండము 2:10 లో ఈ విధంగా ఉంది, **"మరియు ఆ**

**తోటనుతడుపుటకు ఏదేనులోనుండి ఒక నది బయలుదేరి అక్కడనుండి చీలిపోయి నాలుగు శాఖలాయెను".**( దీని అర్ధము, జీవనది భూమిమీద నాలుగు దిక్కులలోఉన్న సమస్త జనులకొరకు ప్రవహించడింది) ఆయన అంటున్నాడు, **"మెట్టలమీద నదులను పారజేయుదును," ఈ నదులు ఎక్కడ ప్రవహిస్తే అక్కడ స్వస్థత కలుగుతుంది. మనము ఈ నదులపై యున్నాము. యెషయా 58:11 లో ఆయన నిత్యము మనలను నడిపించును అని ఉంది. దీని అర్ధ**ము, యేసు ఏవిధముగా తండ్రి చిత్తానుసారముగా జీవించియున్నాడో అదే విధంగా మన స్వచిత్తము కాక తండ్రి చిత్త ప్రకారము మనము జీవిస్తాము.

యహెజ్కేలు 47:9 " వడిగా పారు ఈ నది వచ్చు చోట్లనెల్ల జలచరములన్నియు బ్రతుకును. ఈ నీళ్ళు అక్కడికి వచ్చుటవలన ఆ నీరు మంచినీళ్లగును గనుక చేపలు బహువిస్తారములగును(యేసు నేను మిమ్ములను మనుష్యులను పట్టు జాలరులుగా చేయుదును అని చెప్పెను) ఈ నది ఎక్కడికి పారునో అక్కడ సమస్తమును బ్రతుకును" ఈ నదులన్నియు ఒక్క నది/జీవనది యగును. ఇదియే యేసుక్రీస్తు మనసు, ఇది సమస్త జనముల యొద్దకు వెళ్ళుచున్నది.

పరమగీతములు 5:2 లో ఆమె అకస్మాత్తుగా " నేను నిద్రించితిని" అని చెప్తుంది. చాలాసార్లు స్వచిత్తము తల ఎత్తినప్పుడు ఆత్మీయమైన నిద్రలోనికి వెళ్ళిపోతావు. ఈ విధంగా ఆత్మీయ నిద్రలోనికి వెళ్ళిపోయిన వారు క్రీస్తు మనస్సు కలిగియుండలేరు, క్రీస్తు ఆత్మచేత నడిపించబడలేరు.

రెండవ రకమైన నిద్ర కూడా ఉంది. అదేమిటి అనగా పరమ గీతములు 5:2 లో **" నేను నిద్రించితినే గాని నా మనస్సు మేలుకొని యున్నది, నా సహోదరి, నా ప్రియురాలా, నా పావురమా, నిష్కళంకురాలా, నాకు తలుపు తీయుమనుచు నా ప్రియుడు వాకిలి తట్టుచున్నాడు."** వేరొక మాటలో చెప్పవలెనంటే ఆమె నిద్రలోనికి వెళ్ళిపోయినప్పటికీ ఆమె మనస్సు/ హృదయుము మేలుకొని (ఆత్మీయ మెలకువ) తన ప్రియుడు క్రీస్తు పిలుపుకొరకు మేలుకొని యున్నది. ఆమె స్వచిత్తము నిద్రలోనికి వెళ్ళిపోయింది కాని ఆమె హృదయము తన ప్రియుని పిలుపు కొరకు మేలుకొని యున్నది.

స్వచిత్తము లేదా స్వార్ధము నిద్రలోనికి వెళ్ళినప్పుడు క్రీస్తుకు చెందిన నీఆత్మ నీ ప్రియుడైన యేసుక్రీస్తు కొరకు మెలకువ కలిగి యుంటుంది. నీ స్వచిత్తము, నీ ఆలోచనలు, నీ ఉద్రేకములు రోజంతా నీమీద (నీ మనస్సు) దాడి చేస్తున్నప్పుడు నీ మనస్సులో నెమ్మది పొందగలవా? క్రీస్తు రాజ్యము/ఆత్మ లో స్వచిత్తము యిమిడి యుండలేదు. నీవు దేవుని ఆత్మచేత పట్టబడినప్పుడు నీ స్వచిత్తము నిద్రలోనికి వెళ్ళి, పూర్తిగా నీ మనసులో అణచివేయబడుతుంది. నీవు క్రీస్తు మనసులోనికి లోతుగా వెళ్ళినప్పుడు, నీ ప్రియుని స్వరాన్ని మరలా వినడం మొదలు పెడతావు. **" నేను నిద్రించితినే గాని నామనస్సు మేలుకొని యున్నది. నా సహోదరీ, నా ప్రియురాలా, నా పావురమా, నిష్కళంకురాలా, నాకు తలుపు తీయుమనుచు నా ప్రియుడు వాకిలి తట్టుచున్నాడు."** నీ హృదయము ఆయన కొరకు ఎల్లప్పుడు తెరచియుంచాలని, ఆయుతో సహవాసము కలిగియుండాలని, ఆయన మాట్లాడేది నీవు ఆలకించాలని ఆయన కోరు కుంటున్నాడు.

పరమగీతములు 5:2-3 లో ఆయన ఆమెతో ఈ విధముగా చెప్పుచున్నాడు, **"నా సహోదరీ, నా ప్రియురాలా, నా పావురమా, నిష్కళంకురాలా, అలకింపుము నా తల మంచుకు తడిసినది నా వెండ్రుకలు రాత్రి కురియు చినుకులకు తడిసినవి. నేను వస్త్రము తీసివేసితిని, నేను మరల దానిని ధరింపనేల?"** ఆయన ఆమెను/మనలను నా ప్రియురాలా, నా పావురమా, నిష్కళంకురాలా అని పిలుస్తున్నాడు. ఆయన తల అనగా క్రీస్తు మనస్సుగా చెప్ప బడుచున్నది. ఆయన అంటున్నాడు, " ఆలకింపుము, నా తల అభిషేకముతో నింప

బడియున్నది" ఆయన పాదములు కడుకొన్న రీతిని కూడా ఆయన మాట్లాడుచున్నాడు. పాదములు అనగా ఆయన సంఘము యొక్క నడకను గూర్చి మాట్లాడుచున్నాడు. మనలను ఆయన రక్తములో శుద్ధి చేసియున్నాడు. ఆయన నీతి వస్త్రము మనము ధరించుటకు ఆయన స్వరూపములో నూతన వ్యక్తిగా తీర్చుటకు ఆయన వస్త్రము తీసివేయబడినది, ఆయన వస్త్రమును తీసి మన భుజముల మీద ఉంచి ఆయన మనకొరకు సిద్ధపరచిన స్వాస్థ్యమును, అభిషేకమును పొందుకొనుటకు మనలను పిలుచు చున్నాడు. ఆయన మహిమలో, ఆయన ప్రసన్నతలో ఆయనకు ఏమైతే ఉన్నదో ఆ పరిపూర్ణతలో మనలను ఉంచుటకు ఆయన ఆశపడు చున్నాడు. **" మనము దిగంబరులము కాక వస్త్రము ధరించుకొనిన వారముగా కనబడుదము. కాబట్టి పరలోకము నుండి వచ్చు మన నివాసముదీనిపైన ధరించుకొన నపేక్షించుచు దీనిలో మూల్గు చున్నాము ఈ గుడారములో ఉన్న మనము భారము మోసుకొని మూల్గుచున్నాము. ఇది తీసివేయ వలెనని కాదుగాని మర్త్యమైనది జీవము చేత మ్రింగి వేయబడునట్లు, ఆ నివాసమును దీనిపైని ధరించు కొనగోరుచున్నాము." (2 కొరింథీ 5:2-4)**

ఆయన పాదములను కడిగియున్నాడు/మనలను శుద్ధి చేసియున్నాడు. ఆయన అంటున్నాడు, " నిన్ను నేను శుద్ధి చేసిన తరువాత మరల నీ పాత వస్త్రము/పాత స్వభావము ఎలా ధరించుకుంటావు, (మరల ఎలా నీ పాత మనిషిని తిరిగి తీసుకువచ్చి నీ స్వచిత్తమును సంతోషింపచేసు కుంటావు) ఎలా నా సన్నిధినుండి బయటకు వెళ్ళి నిన్ను నీవు అపవిత్ర పరచుకుంటావు? నీ నడకను, నా న డకను క్రీస్తు శుద్ధి చేసిన తరువాత ఏ విధముగా నీవు బయటకు వెళ్ళి నీ స్వచిత్తములో నడుస్తావు? ఎలా మరలా బయటకు వెళ్ళి తండ్రికి అవిధేయత చూపగలము? ఆయన మనలను శుద్ధి చేసిన తరువాత, ఆయన పరిశుద్ధతను ఆయన ప్రసన్నతను అనుభవించిన తరువాత కడుగబడిన పాదాలను ఎలా అపవిత్ర పరచుకోగలము?

పరమగీతములు 5:4 (యాంప్లిఫైడ్ బైబిలు) ఈ విధముగా చెప్తుంది. **" తలుపు సందులో నా ప్రియుడు చెయ్యి యుంచగా నా అంతరంగము అతని యెడల జాలి గొనెను."** ఈ దినము నీకు నేను వేసే ప్రశ్న ఏమిటనగా ప్రభువు స్వరము నీవు విన్నప్పుడు నీ హృదయము కదిలించ బడుతుందా? నా హృదయము కదిలించబడుతుంది. నాలో ఆయన మృధువైన స్వరాన్ని నేను విన్నప్పుడు నా హృదయము నిజముగా కదిలించ బడుతుంది. ప్రభువు స్వరమును వింటున్నప్పుడు ఆయన ప్రేమను, క్షేమమును అనుభవించగలుగుతాము. ఆయన మనలను నిజముగా ప్రేమిస్తున్నాడు. మనకు సహాయము అవసరమైయున్న సమయములో ఆయన మనలను దర్శించి మనకు సహాయము చేయగలిగిన వాడు ప్రభువు ఒక్కడే. ప్రజలు, మన తల్లి తండ్రి, స్నేహితులు, మనం ప్రేమించేవారితో సహా, మనం అనుభవిస్తున్న బాధను అర్థం చేసుకోలేని, సహాయం చేయులేని నిస్సహాయ స్థితిలో ఉంటారు. మరొక ప్రక్క మనకు సంభవించిన పరిస్థితులు ఏవైయున్నప్పటికి (మనం అనుభవిస్తున్న బాధను ఎవరూ వినకపోయినప్పటికి) మన ప్రియమైన యేసుక్రీస్తు ఎల్లప్పుడు మనతో ఉంటాడు. నేను నిన్ను ఎన్నడును విడువను ఎడబాయను అని ఆయన వాగ్దానం చేసియున్నాడు. మనం ఎల్లప్పుడు ఆయనయందు నమ్మిక యుంచి ఆయనతో మాట్లాడగలం. ఆయన విరిగిన హృదయముగల వారిని బాగు చేసి వారి కన్నీరు అంతటిని తుడిచివేయును.

ప్రతీ ఒక్కరి హృదయము యేసుకొరకు కదిలించబడదు. ప్రతీ ఒక్కరూ దేవుని సన్నిధిని ఆశించరు. కొంతమంది వారి హృదయంలో ఇలా అనుకుంటారు, "దేవా నన్ను ఒంటరిగా వదిలెయ్యి. నా నుండి దూరంగా వెళ్ళిపో, నా జీవితంలోని ఫలానా విషయంలో నీవు జోక్యం చేసుకోవద్దు!

నన్ను వదిలెయ్యి. నన్ను గురించి పట్టించుకోవద్దు అంటారు''. చాలామంది తమ జీవితాలలోని ప్రతీ విషయాన్ని దేవునికి అప్పచెప్పకుండా వారి హృదయాలను కఠినం చేసుకుంటారు, కాని కొంతమంది ఉన్నారు, దేవుని ఆత్మ వారిలో సంచరించినప్పుడు వారు ప్రభువు మెల్లనైన స్వరము కొరకు ఆయన స్పర్శ కొరకు మోకాళ్ళ అనుభవంలో ఎదుగుతూ దేవుని కొరకు తృష్ణగొనేవారున్నారు.

ఆయన త్వరలో తన ఆత్మ ద్వారా మరొకసారి నిన్ను దర్శించ బోతున్నాడు. ఎప్పుడు ఏ విధంగా నిన్ను దర్శిస్తాడో నాకు తెలియదు. తండ్రికి మాత్రమే తెలుసు. నీ నంబరు, నీవు ఎక్కడ ఉన్నావో ఆయనకు తెలుసు. మరలా ఆయన నిన్ను తాకినపుడు నీ ఆత్మ కదిలించబడుతుంది అంతేకాదు నీవు ఆయన స్వరాన్ని మరల మరల వినటానికి ఆశపడతావు.

పరమగీతములు 5:5-7 లో ఈ విధముగా చెప్పబడినది. **" నా ప్రియునికి తలుపుతీయ లేచితిని నా చేతినుండియు నా వ్రేళ్ళనుండియు జటామాంసి గడియలమీద స్రవించెను నా ప్రియునికి నేను తలుపు తీయునంతలో అతడు వెళ్ళిపోయెను"** నిజానికి అతడు ఎక్కడికీ వెళ్ళలేదు. ప్రభువు ఆమెలోనే ఉన్నాడని, ఆమెలోనే ఆయనను కనుగొనాలని ఆమెకు బోధించుటకు ప్రభువు ఆశించియున్నాడు. మొదట ఆమె ఈ విషయాన్ని అర్ధం చేసుకోలేక పోయింది. అందుకే ఈ విధంగా అంటుంది, " **అతని మాట వినుటతోనే నా ప్రాణము సొమ్మసిల్లెను నేను అతని వెదకినను అతడు కనబడక పోయెను నేను పిలిచినను అతడు పలుక లేదు పట్టణములో తిరుగు కావలివారు నా కెదురుపడి నన్ను కొట్టి గాయపచిరి ప్రాకారము మీది కావలి వారు నా పై వస్త్రమును దొంగిలించిరి"** ఆమె ఏమి చెయ్యవలెనో తెలియక పంచేంద్రియ రాజ్యములో ఆయనను వెదకుట ప్రారంభించినది. ఆమె వెదకినది కాని ఎక్కడా కనుగొనలేకపోయింది. పట్టణములోని కావలివారు, ప్రాకారము మీది కావలి వారి ( ఇది లోకల్ చర్చెస్ మరియు మినిస్ట్రీస్‌కి ప్రతీకగా ఉన్నాయి) దగ్గరకు వెళ్ళింది కాని వారు ఆమెను కొట్టి ఆమె పై వస్త్రము/ ముసుగు దొంగిలించారు.

దేవుడు మృధువైనవాడు కాబట్టి నీవు దేనిని ఎన్నుకుంటావో దాని విషయములో నీకు స్వేచ్చను ఇచ్చాడు. నీ హృదయమనే తలుపును తెరచి ఆయనను లోపలికి ఆహ్వానించే అవకాశము నీముందు ఉంచబడింది. షూలమ్మితి అక్కడ తప్పు చేసింది అనికాదు కాని, దేవుడు ఆమెకు ఏదో బోధించాలని కోరుతున్నాడు. ఆమె నేర్చుకునే అనుభవము గుండా వెళుతుంది. ఆమెను విడువను ఎడబాయను అనే విషయాన్నిఆమెకు బోధించుటకు ప్రభువు ఆశించి యున్నాడు. నిజానికి ఆమెకు తెలిసిన దానికంటే సమీపముగా ప్రభువు ఉన్నాడు. ఆయన తోటను/ఆమెను ఎన్నడు విడువడు. ఆమెతో కలిగి యున్న సంబంధము నుండి ఎన్నడూ బయటకు వెళ్ళడు. ఆయన ఆమెలో/ తోటలోనే ఎప్పుడూ ఉంటాడు. ఆయన ఆమెకు తెలియనంత లోపలికి వెళ్ళాడు. ఆమెకూడా ఆయనలా ఉం ఉండాలని.

ఆమె పట్టణములోని కావలివారి దగ్గరకు ఇతర స్థలాలకు వెళ్ళినట్లుగా వాక్యంలో చెప్పబడింది. ఆమె ఏమి చెయ్యాలో తెలియక ఆమె ప్రాణము సొమ్మసిల్లిపోయింది. ఆమె ప్రియుడుతో కలిసి చక్కగా మాట్లాడుకునేది. ఆమె ప్రియుని సన్నిధిని ప్రతీరోజూ అనుభవించేది. ఆమె అతనిని ప్రేమించింది. వారిద్దరి మధ్య ఉన్న ఆ ప్రేమ వ్యవహారంలో ఎంతో ఆనందించేది. ఆమె ప్రియునితో ఉన్న సహవాసములో, సంబంధములో ఎంతో సౌఖ్యాన్ని అనభవించి, తృప్తి చెందినది. మరి ఇప్పుడయితే అతనిని వెదుకుటకు అతని అనుభవాన్ని మరలా పొందుకొనుటకు తన స్వరమును మరల వినుటకు ఆమె ఆశిస్తుంది.

దేవుడు నీవు ఉన్న పరిస్థితినుండి నిన్ను వెనక్కి తీసుకు వచ్చినప్పుడు, నీ ఆత్మ ఆయన కొరకు ఎక్కువ ఆకలిని దప్పికను కలిగి ఉంటుంది.

కొన్ని సార్లు మన దైనందిన కార్యక్రమాలలో దేవునితో తృప్తి చెందుతూ ఉంటాము. కొన్నిసార్లు దేవుని వెబడించలేని స్థితిలో ఉంటాము. ఉదాహరణకు, దేవుడు నిన్ను ఆర్థికంగా, లేక ఉద్యోగంలో, కుటుంబంలో దీవించినప్పుడు నీవు తృప్తి చెందుతావు. నీవు ఏమైయున్నావో నీవు ఎక్కడ ఉన్నావో ఇదంతా నీ కృషి వలనే అని నీవు అనుకున్నప్పుడు, దేవునిలో నీకున్న సంబంధము తగ్గిపోతుంది. నీవు ఇదివరకు దేవుని వెంబడించినట్లుగా, దేవునితో మాట్లాడినట్లుగా ఇప్పుడు చేయలేవు. నీ ఆత్మ ఆత్మీయమైన మరణములోనికి వెళ్ళిపోయింది. కాబట్టి నీవు ఎరిగిన ఈ దేవుని మార్గములో చల్లబడిపోతావు. నీవు మరల మేల్కొలవబడాలంటే, ప్రస్తుతము నీవున్న స్థితినుండి దేవుడు నిన్ను వెనుకకు తీసుకు వచ్చి, నీలో నీకు కనిపించనంత లోతైన ప్రదేశానికి ఆయన వెళ్ళిపోతాడు. ఆయన నిన్ను ఇక ఎన్నటికీ ప్రేమించడు అని కాదు, ఆయన నిన్ను ప్రేమిస్తున్నాడు, మరల తనను ప్రేమించే స్థితికి నిన్నుతీసుకురావాలని ఆయన ఆశిస్తున్నాడు. ఆయన ఈ విధంగా ఎందుకు చేస్తున్నాడు అంటే నీవు నీ అంతరాత్మలో ఉన్న ప్రభువు దగ్గరకు వెళ్ళి ఆయనతో సహవాసము, సంబంధము కలిగి మరల నూతనముగా ఉన్నత స్థానములోనికి నీవు రావడానికే.

ఆమె ఈ విధముగా చెప్తుంది, **"పట్టణములో తిరుగు కావలివారు నా కెదురుపడి నన్ను కొట్టి గాయపరచిరి. ప్రాకారముమీది కావలివారు నా పై వస్త్రమును దొంగిలించిరి".** తరవాత 8 వ వచనములో **" యెరూషలేము కుమార్తెలారా, నా ప్రియుడు మీకు క నబడిన యెడల ప్రేమాతిశయము చేత నీ ప్రియురాలు మూర్ఛిల్లెనని మీరతనికి తెలియజేయుడి".**

**వారు ఆమెను శ్రమపెట్టి గాయపరచినప్పటికీ, మీరు నా ప్రియుడ్ని చూచినట్లయితే, ప్రేమాతిశయము చేత నేను మూర్ఛిల్లి యున్నాని తెలియజేయండి అని వారిని ప్రాధేయ పడుతుంది. అతను ఎక్కడకు వెళ్ళియున్నాడో ఎందుకు వెళ్ళియున్నాడో ఆమెకు తెలియదు కాని అతనిని మరల కనుగొనుటకు అతనితో ఏకమగుటకు దేనినైనా ఓర్చుకొనుటకు ఆమె సిద్ధపడుతుంది. ఇదే దేవుడు కోరుకునేది. నీ ఆత్మ ఆయన ప్రేమలో పడినప్పుడు నీవు ఆయన కొరకు ఆశిస్తావు, ప్రతీరోజు ఆయనతో సహవాసము కలిగి ఆయన సన్నిధిలో గడిపేవరకు నీవు తృప్తి చెందలేవు. నీవు అలా ఉన్నప్పుడు నీ ఆత్మ పొందుకున్న ఆనందము మాటలలో వివరించలేవు. ఆయన స్వరాన్ని నీవు విన్నప్పుడు అంతా మంచిగా ఉండుట నీవు తెలుసుకుంటావు. నీయెదుట ఏదైనా ఒక విషయము ఉన్నప్పుడు, నీవు బయటకు వెళ్ళి ఏదైనా చేయవలసి వచ్చినప్పుడు దానికిముందు ఆయనతో సమయము గడపవలసిన అవసరతను తెలుసుకుంటావు.**

**మొదట ఆమెను పరిహాసము చేశారు, కాని ఆమెలో ఉన్న ఏదో ఒక ప్రత్యేకతనుబట్టి వారు ఆకర్షించబడ్డారు. వారు ఆమెను** *" స్త్రీలలో అధిక సందరివగుదానా"* **అని పిలుస్తున్నారు.** 9 వ వచనములో వారు మరల ఈ విధంగా మాట్లాడుతున్నారు, **" స్త్రీలలో అధిక సుందరివగుదానా, వేరు ప్రియునికన్న నీ ప్రియుని విశేషమేమి?"** యేసుక్రీస్తు ప్రేమలో పడి ఆయన కొరకు నీవు నిలువబడినప్పుడు ప్రజలు నిన్ను పరిహాసము చేస్తారు. క్రీస్తులో సత్యమైనది ఏదో అది నీవు చేసినప్పుడు కొంతమంది ప్రజలు నిన్ను ఇష్టపడరు.

ఆమె క్రీస్తుతో ప్రేమలో పడింది కాబట్టి వారు ఆమెను పరిహాసము చేశారు. 'వేరు ప్రియునికన్న నీ ప్రియుని విశేషమేమి? అని వారు ఆమెను అడుగుచున్నారు''. అకస్మాత్తుగా ఆమె అతని అందాన్ని వారికి వివరించడం మెదలుపెట్టింది. అతని సౌందర్యమును గురించి ఒక అందమైన చిత్రపటమును వారి మనసులో గీయగలిగింది. నీవు ఆయనతో సంబంధము కలిగి క్రీస్తు స్వరూపములోనికి నీవు మార్చ

బడినట్లయితే నీ ప్రియుని రూపము గురించి వివరించగలవు. క్రీస్తు నీలోను, నీద్వారా ప్రతిబింబించుట ప్రజలు చూస్తారు.

పరమగీతములు 5:10-16 లో ఆమె ఈ విధముగా వివరిస్తుంది. " నా ప్రియుడు ధవళవర్ణుడు'' (పరిశుద్ధుడు, కళంకము లేనివాడు, మరియు నీతిమంతుడు) మరొక మాటలో '' ఆయనలో అవినీతి లేదు,పాపము లేదు. ఆయన నిర్దోషి, పరిశుద్ధుడు, దయామయుడు.'' దేవుడంటే మంచితనము, కృప, దయ మరియు నిష్కళంకము. ఆయనలో చీకటిలేదు. " నా ప్రియుడు పరిపూర్ణ జీవము అయి ఉన్నాడు. ఆయన పరిశుద్ధుడు. ఆయన మనసులో చెడు ఆలోచన లేదు''. **"రత్నవర్ణుడు, పదివేలమంది పురుషులలో ఆయనను గర్తింపవచ్చును"** ( ఆమె చెప్తుంది, అతను ప్రపంచంలోనే గొప్పవాడు). **" అతని శిరస్సు అపరంజివంటిది. అతని తల వెంట్రుకలు కాకపక్షముల వలె కృష్ణ వర్ణములు అవి నొక్కులు నొక్కులుగా కనబడుచున్నవి. అతని నేత్రములు నదీతీరములందుండు గువ్వలవలె కనబడుచున్నవి. అవి పాలతో కడుగబడినట్టున్నవి. అవి చక్కగా తాచిన రత్నములలె ఉన్నవి, అతని చెక్కిళ్ళు పరిమళ పుష్పస్థానములు. సుగంధ వృక్షములచేత శోభిల్లు ఉన్నత భూభాగములు అతని పెదవులు పద్మముల వంటివి. ద్రవరూపక జటామాంసివలె అవి పరిమళించును అతని కరములు తార్షీషు రత్న భూషితమైన స్వర్ణగోళమువలె ఉన్నవి అతని కాయము నీలరత్నఖచితమైన విచిత్రమగు దంతవు పనిగా కనబడుచున్నది అతని కాళ్ళు మేలిమి బంగారు మట్లయందు నిలిపిన చలువరాతి స్థంభములవలె ఉన్నవి. అతని వైఖరి లెబానోను పర్వత తుల్యము అది దేవదారు వృక్షముల యంత ప్రసిద్ధము అతని నోరు అతి మధురము. అతడు అతి కాంక్షనీయుడు. యెరూషలేము కుమార్తెలారా, ఇతడే నా ప్రియుడు ఇతడే నా స్నేహితుడు".**

నీవు సేవిస్తున్న నీ తండ్రియైన దేవుడు, యేసుక్రీస్తును నీకు ప్రభువు అనే విషయాన్ని గ్రహించావా? ఆయన రాజులకు రాజు, ప్రభువులకు ప్రభువు అనే విషయాన్ని గ్రహించావా? సమస్త జనములకంటే ఆయన అధికుడు అనే విషయాన్ని గ్రహించావా? దేవునికంటె పైనున్నది మరి యేదియు లేదు. మెత్తం ప్రపంచానికే ఆయన ప్రభువు. ప్రపంచమంతటిలో ఉన్నదంతయు ఆయన సొంతం. నీకేదయినా అవసరత ఉన్నట్లయితే దానిని ఆయన తీర్చగలడు. ఆయనలో నీకు ఇవ్వలేనిదంటూ ఏదీలేదు.

బంగారము దేవుని స్వభావమునకు ప్రతీకగా ఉంది. ఈ దేవుని స్వభావమును యేసుక్రీస్తు పరిపూర్ణముగా ప్రతిబింబింపచేశాడు. కాని ఎంతమంది ఆయనను హీనపరచి యున్నారో నీవు నిజంగా అర్థం చేసుకున్నావా? ఆయనతో పరిచయము ఉన్న ప్రతీ ఒక్కరూ ఆయనను తిరస్కరించారు. వారు ఆయనను ద్వేషించారు. క్రీస్తును ద్వేషించే ఒక భాగము నీలోనే ఉందని నీకు తెలుసా? నీ స్వచిత్తము ఆయనను ద్వేషిస్తుంది, **" ఏలయనగా శరీరానుసారమైన మనస్సు దేవునికి విరోధమైయున్నది. అది దేవుని ధర్మశాస్త్రమునకు లోబడదు, ఏమాత్రమును లోబడదు."(రోమా 8:7) నీలో ఒక భాగముంది, అది క్రీస్తువిరోధి. నీలో ఉన్న నీ స్వచిత్తమే క్రీస్తు విరోధి. ఇది దేవునికి విరోధమైనది, ఆయన చిత్తమునకు లోబడకుండా తిరస్కరించేది. యేసు (మన ప్రియుడు) అందరిచేత ద్వేషించబడి, హీనపరచబడి తిరస్కరించబడి యున్నాడు. ఈ రోజు కూడా ఇదే విధంగా ఉంది. ఈ రోజులలో కూడా ఆయన ద్వేషించబడుచున్నాడు.**

**లోకము ఆయనను ద్వేషించింది. ఆయనలో నీవు ఏకమైయున్నావు కాబట్టి నిన్ను కూడా ద్వేషిస్తుంది. ఇప్పుడు నీవు ఆయన స్వరూపము లోనికి మలచబడుచున్నావు, ఆయన స్వరూపములోనికి మలచ బడిన తరువాత దేవుని ప్రసన్నత, ప్రభావమును నీవు కలిగి యుంటావు.**

**ఆమె చెప్తుంది, " అతని**

**నేత్రములు గువ్వలవలె కనబడు చున్నవి". యేసు నేత్రములు నీ ద్వారా చూస్తున్నాయి. ఆయన నీలో జీవిస్తున్నాడు. నీ కళ్ళు ఒక వ్యక్తిమీద పడినప్పుడు అకాస్మాత్తుగా ఆ వ్యక్తిని గురించి దుఃఖపడతావు అనే విషయాన్ని నీవు ఎప్పుడైనా గమనించావా? అదే క్రీస్తు నీలో జీ**వించుట. క్రీస్తు నీలో జీవిస్తున్నప్పుడు ఆ వ్యక్తిలోని బాధను కూడా నీవు చూడగలవు. ఆయన కళ్ళు గువ్వలవలె ఉన్నవి. నీవు ఆయనలో భాగమైనప్పుడు నీవు ఆవ్యక్తి కళ్ళల్లోనికి చూచినప్పుడు దేవుని సమాధానము వారి దగ్గరకు వెళ్ళడం చూస్తావు. యేసు దయ, ప్రేమ, కనికరము గలిగిన కన్నులు గలవాడు, కాని ఆయన కళ్ళు అగ్ని జ్వాలల వలె ఉన్న సందర్భాలు కూడా ఉన్నాయి. "ఆయన నేత్రములు నదీతీరము లందుండు గువ్వలవలె ఉన్నవి" ఎందుకనగా ఆయన ఎల్లప్పుడు తండ్రియందున్నాడు. ఆయనలో తండ్రి నుండి అభిషేకము నిరంతరము ప్రవహిస్తుంది. ఆమె ప్రేమలో పడిన వ్యక్తిని గురించి వివరిస్తుంది, ఆమె ప్రేమాతిశయము చేత మూర్ఛిల్లినది.

నేను కూడా చాలాకాలం క్రితం ప్రభువు ప్రేమలో పడ్డాను అని ఒప్పుకొంటున్నాను. కష్టమైన, బాధాకరమైన కొన్ని పనులు ఆయన నన్ను చెయ్యమని కోరిన సందర్భాలున్నాయి, కాని నీవు ఎవరినైనా ప్రేమించినపుడు అది కష్టమైనా నీవు లెక్కచేయవు. నీవు చేసేదంతా ఆ వ్యక్తిని సంతోషపెట్టడం కొరకు చేస్తావు. అలాగే ఇదిఅంతయు నీ మంచి కొరకే అని, తండ్రి మహిమకొరకు అని నీవు తెలుసుకుంటావు.

దేవునిలో నాజీవితం మొదలు పెట్టినప్పుడు నాలో కొన్ని బలహీనతల కారణంగా నేను దేవుని ఎల్లప్పుడు సంతోష పెట్టలేక పోయాను. కోపము, ఉద్రేకము, ద్వేషము కలిగి నన్ను ఎల్లప్పుడు తన అధీనములో ఉంచుకోవాలని ప్రయత్నించే నా భర్త గురించి నేను భయపడ్డాను. సమయము వచ్చినప్పుడు దేవుడు నన్ను లెవనెత్తియున్నాడు. తరువాత దేవుడు నన్ను ఫలానా మీటింగ్‌కు వెళ్ళు అని చెప్పినప్పుడు నేను వెళ్ళాను. దేవునికి విధేయత చూపుతూ నాకు ఎదురయ్యే ప్రతీ వ్యతిరేకతను నేను సహించు కున్నాను. దేవుడు నన్ను దీవించాడు. ఆయన సమయములో దేవుడు నా భర్తను దర్శించాడు.

దేవునిలో నడుస్తున్న మనము , కొన్నిసార్లు చాలా భయాలు కలిగి , మన కుటుంబాన్ని, భర్తను, పిల్లలను, స్నేహితులను దేవునింటె ఎక్కువగా వారినే సంతోషపెట్టడానికి ప్రయత్నిస్తాము. వద్దు అని చెప్పడానికి మనకు ధైర్యం సరిపోదు. ఎందుకంటే వారిని బాధపెట్టడం మనకు ఇష్టం ఉండదు లేదా వారు మనకు వ్యతిరేకముగా తిరిగి మనలను తిరస్కరిస్తారు అని భయపడతాము. ఒక ప్రక్క ఇష్టం లేకుండానే ఇవన్నీ చేస్తాము, మరొక ప్రక్క దేవుని సంతోషపెట్టలేము. ఈ రకమైన అవిధేయత ద్వారా చాలా ఇబ్బంది పడతాము. మనము ఎదుర్కొంటున్న ఇబ్బందులనుబట్టి విధేయతను నేర్చుకుంటాము. ఆయనకు విధేయత చూపించినప్పుడు చాలా ఆశీర్వాదాలు మనకొరకు దాచిఉంచబడ్డాయి అనే విషయాన్ని ఇంకా త్వరగా నేర్చుకుంటాము. ద్వితీయోపదేశకాండము 30:19-20 లో ఈ విధముగా ఉంది. **" నేడు జీవమును మరణమును, ఆశీర్వాదమును శాపమును నేను నీ యెదుటను ఉంచి, భూమ్యా కాశములను మీమీదు సాక్షులుగా పిలుచు చున్నాను. నీ పితరులైన అబ్రాహాము ఇస్సాకు యాకోబులకు ఆయన ప్రమాణము చేసిన దేశములో మీరు నివసించునట్లు యెహోవాయే నీ ప్రాణమునకును నీ దీర్ఘాయుష్షునకును మూలమై యున్నాను. కాబట్టి నీవును నీ సంతానమును బ్రతుకుచు, నీ ప్రాణమునకు మూలమైన నీ దేవుడైన యెహోవాను ప్రేమించి ఆయన వాక్యమును విని ఆయనను హత్తు కొనునట్లును జీవమును కోరుకొనుడి."** నీవు దేవునిలో ఉన్నప్పటికీ, కొన్నిసార్లు నీ స్నేహితులవలె ఉండటానికి ఇష్టపడతావు. వారు ఏ విధమైన బట్టలు ధరించారో అలాంటివే నీవు

కూడా ధరించడానికి ఆశపడతావు. గుంపులో ఉండటానికి ఇష్టపడతావు కాబట్టి నీవు మనుష్యులను సంతోషపెట్టే వాడివిగా/దానివిగా ఉంటావు. అలాంటి పరిస్థితినుండి బయటకు రావడానికి అనువైన పరిస్థితులను నీకు కలిగించి, ఆయనదగ్గరకు వచ్చి ఆయనకు ప్రథమ స్థానమును ఇచ్చి, ఆయనను సంతోషపెట్టే స్థితికి దేవుడు నిన్ను తీసుకువస్తాడు. నీవు నిజమైన శాంతిని, సంతోషమును అనుభవించడం మొదలుపెడతావు. నీవు ఎదిగి పరిపక్వములోనికి రావడం మొదలుపెడతావు. ప్రజలు నిన్ను ఇష్టపడినా, ఇష్టపడకపోయినా, వారు నీ గురించి ఏమి అనుకుంటున్నా, నీవు లెక్కచేయవు. ఎందుకంటే నీవు దేవునితో సంబంధము కలిగియుండి అన్నింటికంటె ముఖ్యముగా ప్రభువును మాత్రమే సంతోషపెట్టే స్థితిలో నీ జీవితం ఉంది. ఆయన ఏ ఉద్దేశ్యమైతే నీ జీవితంలో పరిపూర్ణం చెయ్యాలనుకుంటున్నాడో వాటిని అన్నిటిని నీవు అనుమతిస్తావు. ఆయన ఏమి ఆశిస్తున్నాడో అది చేసే స్థితిలోనికి నీవు వస్తావు.

నీవు దేవునిలో నడుస్తున్నప్పుడు ప్రజలు నిన్ను అర్ధం చేసుకోలేరు. వారు ఏ స్థితిలో ఉన్నారో ఆ స్థితిలోకి నీవు దిగి వెళ్ళవు కాబట్టి వారు నిన్నుగూర్చి తప్పుడు తీర్పు ఇస్తారు. కాని రోమా పత్రిక 13:14లో ఈ విధముగా ఉంది, **" మెట్టుకు ప్రభువైన యేసుక్రీస్తును ధరించుకొనినవారై, శరీరేచ్ఛలను నెరవేర్చుకొనుటకు శరీరము విషయమై ఆలోచన చేసుకొనకుడి."** శరీరవిషయమై ఆలోచన చేసుకొనకుడి దీని అర్థము ఏమిటి అంటే నీలోను, ఇతరులలోను శరీర కోరికలు నెరవేర్చుకొనుటకు ప్రయత్నము చేయవద్దు( నీ స్వంత శరీరము/ లోకసంబంధమైన కోరికలు).

ఆయనలో లోతైన అనుభవములోనికి మనలను తీసుకువస్తున్నాడని నేను నమ్ముతున్నాను. షూలమ్మితి ఆమె ప్రియుడి కాయము/కడుపు, కాళ్ళను గురించి వివరిస్తున్న విధానము నాకు చాలా నచ్చినది. నీవు ఆయన స్వరూపము/పోలిక/స్వభావములోనికి మార్చబడినట్లయితే నీ కడుపు,నీ కాళ్ళు ఈ విధముగానే ఉంటాయి. **" అతని కాయము నీలరత్నఖచితమైన విచిత్రమగు దంతపు పనిగా కనడుచున్నది. అతని కాళ్ళు మేలిమి బంగారు మట్లయందు నిలిపిన చలువరాతి స్థంభమువలె ఉన్నవి".** తండ్రి చిత్తము చేయుటయే ఆయన ఆకలియైయున్నది. శరీరానికి ఆయన ఎప్పుడూ లోబడియుండలేదు కాబట్టి ఆయనకు శరీర సంబంధమైన ఆకలిలేదు. ఆయన కాళ్ళు చలువరాతి అనగా గట్టిరాయి వలె ఉన్నాయి. దీని అర్థము ఆయన తండ్రి చిత్తము చేయుటలో కదలనివాడుగా స్థిరముగా ఉన్నాడు.

తరువాత పరమగీతములు 6:1 లో ఆమె తన ప్రియుని అందాన్ని గురించి వివరించిన తరువాత, వారు కూడా అతనిని వెదకుటకు ఆశించారు. వారు ఆమెను ఈ విధంగా అడుగుచున్నారు. **" స్త్రీలలో అధిక సుందరివగుదానా, నీ ప్రియుడు ఎక్కడికి పోయెను? అతడేదిక్కునకు తిరిగెను మనము పోయి అతని వెదకుదము రమ్ము"** , 2, 3 వచనాలలో ఆమె ఈ విధముగా చెప్పింది, **" ఉద్యానవనమునందు మేపుటకును, పద్మములను ఏరుకొనుటకును నా ప్రియుడు తన ఉద్యాన వనమునకు పోయెను పరిమళ పుష్పస్థానమునకు పోయెను. నేను పద్మములలో మేపుచున్న నా ప్రియునిదానను అతడును నావాడు".** చివరకు తన ప్రియుడు ఎక్కడికి వెళ్ళియున్నాడో తెలుసుకునే తన అవగాహన మేల్కొంది. ఆమెను నిజముగా విడిచిపెట్టలేదని ఆమెలోని లోతైన ప్రదేశానికి మాత్రమే వెళ్ళియున్నాడని ఆమె గ్రహించగలిగింది. వారు ఒకరికొకరు చెందినవారని వారి అన్యోన్యత గురించి మాట్లాడినది.

మొదట మీతో చెప్పబడిన నాదర్శనము దగ్గరకు తిరిగి వస్తున్నాను. నేను చూచిన తోట అభివృద్ధి చెందుతుంది. క్రీస్తు పరిపూర్ణత ప్రత్యక్షపరచుకుంటూ ఆత్మఫలములు వికసిస్తున్నాయి. ఆ ఇల్లు తోటకు చేర్చబడి ఉంది. ప్రతీ

ది కూడా దేవుని క్రమములో ఉంది.

నీవు పరిశుద్ధాత్మకు ఆలయమై యున్నావు. దేవుడు నిన్ను పరిపూర్ణముగా మార్చినప్పుడు నీలో ఆయన సౌందర్యమును ప్రజలందరూ చూస్తారు. ప్రభువు మహిమ పరిపూర్ణమైనప్పుడు ఆలయముతో పనిలేదు. సంఘము/ఆత్మ , క్రీస్తు పూర్తిగా ఒకటైపోతారు. ఈ విషయాన్నే యేసుక్రీస్తు - నేను నా తండ్రియు ఒకటైయున్నాము అని సెలవి స్తున్నాడు. **"తండ్రియుందు నేను, నాయందు తండ్రియు ఉన్నాడు నన్ను చూచిన వాడు తండ్రిని చూచును".** ఇతరులు నీవైపు చూచినప్పుడు, వారు దేవుని గొఱ్ఱెపిల్లయిన క్రీస్తును నీలో చూస్తారు. ప్రకటన 21:22 **" దానిలో ఏ దేవాలయమును నాకు కనబడలేదు. సర్వాధికారియైన దేవుడు ప్రభువును గొఱ్ఱెపిల్లయు దానికి దేవాలయమై యున్నారు."** దేవుడు నిన్ను పరిపూర్ణునిగా చేయడం పూర్తి అయినపుడు, ప్రజలందరూ ఆయన సౌందర్యమును లేదా ఆయన ప్రసన్నతను నీలో చూస్తారు.

ప్రపంచము/సృష్టి ప్రభువు సౌందర్యము/ప్రసన్నతను చూచుటకు వేగిరపడుచున్నది. కాబట్టి నీవు మేల్కొని ఆయన తోటయైయున్నావని గ్రహించి, దానికి సరియైన పోషణ సంరక్షణ ఇచ్చి నీ తోటను నమ్మకముగా కపాడుకో. దేవుడు ఆదామును తోటలో ఉంచినప్పుడు దానిని శుభ్రపరచి కాపాడమని చెప్పాడు. వ్యతిరేకమైన ఆలోచనలు తోటలో రహస్యముగా ప్రాకినట్లయితే అవి ద్రాక్షతీగెలు అభివృద్ధి అవ్వకుండా దేవుని ఫలాలు ఫలించకుండా చేస్తాయి అని చెప్పాడు.

తోటను కలిగియుండుట అనేది చాలా కష్టంతో కూడిన పని అని నాకు తెలుసు. మనము తోట నాటినప్పుడు చాలా ఓర్పు కలిగి కష్టపడి పనిచెయ్యాలి, క్రమం తప్పకుండా కలుపు మొక్కల కొరకు పరిశీలించాలి.

సహజసిద్ధంగా తోట కొరకు ఎవరో ఒకరు ఎలా శ్రద్ధ తీసుకుంటారో అదేవిధంగా నీ ఆత్మీయతోట/మనసు విషయంలో జాగ్రత్తవహించి దానిని కాపాడుకోవడంలో శ్రద్ధ తీసుకోవాలి. క్రమం తప్పకుండా నీ ఆలోచనలను పరిశీలించుకొన్నట్లయితే నీవు ఆత్మీయంగా పడిపోకుండా ఉండ గలుగుతావు. ప్రజలు నీతోటను చూస్తున్నారు అనే విషయాన్ని నీవు గర్తుంచుకోవాలి. నీవు ఎక్కడ ఉన్నప్పటికి- స్కూలులో, ఇంట్లో, పనిలో వారు నిన్ను జాగ్రత్తగా కనిపెడుతూ ఉంటారు. నీ ద్వారా ఏమి ప్రత్యక్షపరచ బడుతుందో వారు చూస్తారు. ఆహాబు తన స్వచిత్తమును/ స్వభావమును ప్రత్యక్షపరచుకున్నాడా? లేక క్రీస్తును ప్రత్యక్షపరుస్తున్నాడా? ప్రజలు నీ తోటలో నడుస్తున్నప్పుడు ప్రేమను, కనికరమును, దయను, ఆనందమును, సమాధానమును కనుగొనగలుగు తున్నారా? లేక అన్ని రకాలయిన శరీర, లోకాశలను నీలో కనుగొంటున్నారా?

నీ జీవిత గమనంలో నీవు క్రీస్తు రాయబారివి అనే విషయాన్ని గుర్తుంచుకోవాలి. సహజంగా లేక క్రీస్తులో నీకు ఎంత అనుభవం ఉంది అనేది కాదు కావలసింది, నీవు ఎక్కడికి వెళ్ళినా, ఏమి చేసినా ఆయన ప్రతినిధిగా ఉండి, ఆయనను చూపించడం కావాలి.

నీవు ఇది గ్రహించినా గ్రహించకపోయినా, ప్రజలు నిన్ను జాగ్రత్తగా గమనిస్తున్నారు. నీద్వారా , నాద్వారా క్రీస్తు ప్రత్యక్షపరచబడటం వారు చూచినప్పుడు వారు మనలను, ప్రభువును గురించి ప్రశ్నించేవారుగా ఉంటారు. ఇతరులు కలిగియున్న మనసుకు , నీ మనస్సుకు మధ్య ఉన్న తేడా ఏమిటి అని నిన్ను అడుగుతారు. దేవునితో నీ సంబంధము బద్రముగా ఉన్నప్పుడు నీవు ప్రకాశిస్తావు . ఇదియే తాళపు చెవి.

నీలో దేవుని సౌందర్యము అనేది నీవు ఆయనతో కలిగియున్న సంబంధము, ఆయన పట్ల నీకు ఉన్న విధేయత మీద ఆధారపడి ఉంది.

---